## అమలాపురంలో రైతుల ఆందోళన.. ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

అమలాపురం : పంటలకు తక్షణమే నీరు అందివ్వాలని డిమాండ్ చేస్తూ అమలాపురం నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని రైతులు మంగళవారం ముట్టడించారు. అక్కడే విధుల్లో ఉన్న పోలీసులను నెట్టుకుంటూ వారంతా కార్యాలయంలోకి చొచ్చుకెళ్లారు. ఇరిగేషన్ డీఈ కార్యాలయం వద్ద రైతులంతా బైఠాయించారు. దీంతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. కాలువల ఆధునికరణ పనుల పేరుతో నీటిని ఆపేసి పనులు చేయిస్తున్న అధికారుల వైఖరిని ఈ సందర్భంగా వారు నిలదీశారు. కాంట్రాక్టర్‌కు సహకరించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇరిగేషన్ డీఈ తక్షణమే తమ వద్దకు వచ్చి సమాధానం చెప్పాలంటూ నిరసన వ్యక్తం చేశారు. దాంతో డీఈ కార్యాలయానికి తాళం వేసేందుకు వారంతా సిద్ధమయ్యారు. వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ఇరిగేషన్ డీఈ శ్రీరామ జనార్ధన్.. రైతులతో మాట్లాడారు. గురువారం సాయంత్రం కల్లా పూర్తిగా నీటిని అందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన విరమించారు.

APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

## ప్రకాశం జిల్లాలో తీవ్ర విషాదం.. రైలు కింద పడి కుటుంబం ఆత్మహత్య

ప్రకాశం జిల్లా: సింగరాయకొండలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ఓ కుటుంబానికి చెందిన నలుగురు రైలు కిందపడి మృతి చెందారు. మృతుల్లో దంపతులతో పాటు ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న రైల్వే పోలీసులు, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమికంగా కుటుంబం ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఘటనతో సింగరాయకొండ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల వివరాలు, ఘటనకు దారితీసిన కారణాలు తెలియాల్సి ఉంది.

సంపుటి : 1 సంచిక : 53 జూలై 15 బుధవారం 2026 పేజీలు : 8 వెల : 2 రూ.

## ఒక్క యువకుడు రగిలించిన మంట

### నేపాల్ మళ్లీ 'అంటుకుంది'




నేపాల్‌లో యువత మరోసారి పెద్ద ఎత్తున ఉద్యమ బాట పట్టింది. సోషల్ మీడియా వేదికగా మొదలైన డిజిటల్ ఆగ్రహం.. ఇప్పుడు రాజధాని ఖాట్మండు వీధులను కుదిపేస్తోంది. వేలాది మంది యువకులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం వెంటనే ఈ ఘటనకు బాధ్యత వహించాలని.. ప్రధానమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక 25 ఏళ్ల యువకుడు వ్యవస్థలోని లోపాలపై నిరసనగా ఆత్మాహుతికి పాల్పడటమే ఈ దావాగ్నికి కారణమైంది. జూలై 9న ఖాట్మండుకు చెందిన 25 ఏళ్ల గణేష్ నేపాలి అనే యువకుడు స్థానిక పాస్‌పోర్ట్ కార్యాలయం బయట ఉన్న ఖాళీ ప్రదేశంలో తన బైక్‌ను పార్క్ చేశాడు. అయితే అది 'నో-పార్కింగ్ జోన్' అని పేర్కొంటూ ఖాట్మండు మెట్రోపాలిటన్ పోలీసులు అతని బైక్‌కు లాక్ వేసి.. 1,000 నేపాలీ రూపాయల జరిమానా విధించారు. ఈ చిన్న జరిమానా విషయంపై గణేష్‌కు, అక్కడి పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అధికారుల వేధింపులతో తీవ్ర మనస్తాపానికి గురైన గణేష్.. అక్కడే అందరూ చూస్తుండగానే తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తీవ్ర గాయాలపాలైన అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ మరణించాడు. సోషల్ మీడియా వేదికగా ఒక్కటైన జెన్ జెడ్ గణేష్ మృతికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో దావానంలా వైరల్ అయ్యాయి. దీంతో దేశంలోని జెన్ జెడ్ యువత ఒక్కసారిగా స్పందించింది. యువత అంతా వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వేదికగా నిరసనలను సమన్వయం చేసుకుంటూ రోడ్లపైకి వచ్చారు. "గణేష్‌కు న్యాయం చేయాలి", "అధికారుల నిర్లక్ష్యం నశించాలి".. "ప్రధాని రాజీనామా చేయాలి" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీలు తీస్తున్నారు. కేవలం ఖాట్మండులోనే కాకుండా నేపాల్‌లోని పలు ప్రధాన నగరాలకు ఈ నిరసనలు వేగంగా పాకాయి. గతంలో కూడా నేపాల్‌లో యువత ఏకంగా జెన్ జెడ్ ఉద్యమంతో గత ప్రభుత్వాన్ని నేలకూల్చారు. ప్రధానిని పారిపోయేలా చేశారు. సోషల్ మీడియా ద్వారా పలు ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టి విజయం సాధించారు.. ఇప్పుడు గణేష్ నేపాలి ఘటన మరోసారి వ్యవస్థపై యువత తిరుగుబాటు చేసేలా చేసింది. ఉత్కంఠలో నేపాల్ రాజకీయాలు పరిస్థితి తీవ్రతను గమనించిన నేపాల్ ప్రభుత్వం, పోలీసులు ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. అయితే నిరసనకారులు మాత్రం కేవలం విచారణలతో సరిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు.. ప్రభుత్వ పాలనలో సమూల మార్పులు రావాలని పట్టుబడుతున్నారు. శాంతిభద్రతలను అదుపులోకి తీసుకురావడానికి ప్రభుత్వం భారీగా భద్రతా బలగాలను మోహరించినప్పటికీ యువత వెనక్కి తగ్గడం లేదు. ఈ పరిణామం నేపాల్ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రభుత్వం పడిపోయే పరిస్థితి వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒక సామాన్య యువకుడి మరణం నేపాల్ భవిష్యత్తును ఏ తీరానికి చేరుస్తుందో చూడాలి.

# పాలసీలు తీసుకురావడం సులభమే.. అమలే అత్యంత కీలకం



అమరావతి : 2019-2024 మధ్య ఏపీలో వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. రాష్ట్రంలో ఆ ఐదేళ్లూ విధ్వంసం జరిగిందన్నారు. ఈరోజు(మంగళవారం) మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సమావేశంలో సీఎం మాట్లాడుతూ... గడిచిన రెండేళ్లు సమష్టిగా పనిచేశామని.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు అర్థం చెప్పామన్నారు. ప్రభుత్వ ఆలోచనల్ని ప్రభుత్వ యంత్రాంగం సమర్థంగా అమలు చేసిందని కొనియాడారు. ఆశించిన మార్పుల్ని కొంతవరకు సాధించగలిగామని.. మరిన్ని రంగాల్లో మెరుగుపడాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి ప్రభుత్వ శాఖ ఎప్పటికప్పుడు తాము సాధించిన ఫలితాలను బేరీజు వేసుకోవాలని సీఎం సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల సదస్సు నిర్వహించటంతో పాటు జీఎస్డీపీని విశ్లేషించుకుంటున్నామని చెప్పారు. 2047 వికసిత్ భారత్ బాటలోనే స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశామన్నారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ లక్ష్యాలను నిర్దేశించుకున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు 19 ఎస్ఐపీబీ సమావేశాలు, 57 కేబినెట్ సమావేశాలు నిర్వహించామన్నారు. గత పాలనలో ఏపీపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం పోయిందన్నారు. కానీ ఆ పరిస్థితిని పునరుద్ధరించామని.. మళ్లీ ఏపీ మోస్ట్ ప్రిఫర్డ్ డెస్టినేషన్‌గా అవతరించిందని వెల్లడించారు. పెద్దఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని.. తద్వారా ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయన్నారు.

వనరుల్ని సమర్థంగా వినియోగించుకోవాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయాధారిత రాష్ట్రంగా ఉన్న ఏపీని పారిశ్రామికంగానూ అగ్రగామిగా నిలబెట్టాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. రాయలసీమలో ఉద్యాన పంటలు, ఖనిజ వనరులు, కోస్తా జిల్లాల్లో ఆక్వా ఇలా వేర్వేరు రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. రేర్ ఎర్త్ మినరల్స్, సిలికా, చీమకుర్తి గ్రానైట్ సహా విలువైన వనరులకు వాల్యూ అడిషన్ చేసేలా ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. ఇన్నోవేషన్ ద్వారా మెరుగైన ఫలితాలను సాధించేందుకు అవకాశం ఉందన్నారు. 'టెక్నాలజీ, వనరులు, నాలెడ్జి మన వద్ద ఉంది. దానిని అందిపుచ్చుకునే నాయకత్వం మనకు కావాలి' అని పేర్కొన్నారు. పాలసీలు తీసుకురావటం సులభమే అయినా వాటిని అమలు చేయటమే అత్యంత కీలకమని చెప్పుకొచ్చారు. ఇక నుంచి నెల వారీ ఆర్థిక నివేదికల ద్వారా ముందుకు వెళ్లాలని నిర్ణయించామన్నారు. ప్రతి నెలా ఒకసారి కార్యదర్శులు, హెచ్‌వోడీల సమావేశం నిర్వహించుకోవటం ద్వారా పురోగతిని సమీక్షించుకుందామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## రామ్ మందిర్ సీఈఓ రేసులో మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్!



అయోధ్య/న్యూఢిల్లీ : అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు మొట్టమొదటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియామక ప్రక్రియ ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక పదవి కోసం ఉత్తరప్రదేశ్ కేడర్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్ దరఖాస్తు చేసుకోవడంతో ఈ రేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అమితాబ్ ఠాకూర్ 1992 బ్యాచ్‌కు చెందిన యూపీ కేడర్ ఐపీఎస్ అధికారి. నిర్బంధ పదవీ విరమణ: పలు శాఖాపరమైన విచారణలు, క్రమశిక్షణా ఫిర్యాదుల నేపథ్యంలో, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆయన సర్వీసులో కొనసాగడానికి 'అనర్హుడు' అని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్చి 23, 2021న ఆయనకు నిర్బంధ పదవీ విరమణ (జశీఎజూబశ్రీంశీతీఎ =వ-అతీవఎవత్) కల్పించింది. సాధారణంగా అయితే ఆయన 2028 వరకు సర్వీసులో ఉండాల్సి ఉంది. రాజకీయ రంగప్రవేశం: పదవీ విరమణ తర్వాత ఆయన 'అధికార్ సేన' అనే కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించినప్పటికీ, చివరి నిమిషంలో ఆయన వెనక్కి తగ్గారు. 'ట్రస్ట్ ఖాతాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఎప్పుడూ ఆడిట్ చేయలేదని, ఇది ఒక స్వతంత్ర సంస్థ అని ట్రస్ట్ చెబుతోంది. ప్రజల్లో నమ్మకాన్ని పునరుద్ధరించడానికి ట్రస్ట్ తన పత్రాలు, వార్షిక నివేదికలు, ఆర్థిక నివేదికలను బహిరంగంగా ప్రజల ముందు ఉంచాలి' అని అమితాబ్ ఠాకూర్ డిమాండ్ చేశారు. కాగా, భక్తుల కానుకల దొంగతనం/దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు రావడంతో రామాలయ ట్రస్ట్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పారదర్శకతను పెంచడానికి, పరిపాలనను బలోపేతం చేయడానికి ట్రస్ట్ ఓ ప్రొఫెషనల్ సీఈఓను నియమించాలని నిర్ణయించింది. ట్రస్ట్ ట్రెజరర్ గోవింద్ దేవ్ గిరి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా నిరోధించడానికి, సంస్థాగత జవాబుదారీతనాన్ని పెంచడానికి అనుభవజ్ఞుడైన అధికారి అవసరం ఉందని స్పష్టం చేశారు.

## నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు ఎంపిక చేసుకోవాలి.. రైతులకు మంత్రి తుమ్మల సూచన

హైదరాబాద్, జులై 14: ఎల్‌నినో ప్రభావంపై తెలంగాణలోని రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక సూచనలు చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో రైతు నేస్తం కార్యక్రమంలో రైతులతో ఆయన నేరుగా మాట్లాడారు. తెలంగాణలో 30 నుంచి 35 శాతం తక్కువ వర్షపాతం నమోదయిందని భారత వాతావరణ విభాగం వెల్లడించిందని తెలిపారు. వచ్చే మూడు నెలలూ వర్షాభావ పరిస్థితులే ఉండవచ్చని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల లభ్యత కూడా తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన సూచించారు. వరి, చెరకు వంటి అధిక నీటి పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వారికి వివరించారు. జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది సాగుపై దృష్టి పెట్టాలని రైతులకు మంత్రి తుమ్మల వివరించారు. తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే వంగడాలు ఎంచుకోవాలని రైతులకు స్పష్టం చేశారు.

## రెండు రాష్ట్రాల ప్రజలు కలిసే ఉండాలి

### కవిత ఆసక్తికర వ్యాఖ్యలు




తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. ఓ సినిమా ఫంక్షన్ కు ముఖ్య అతిథిగా హాజరైన కవిత రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు కలిసివుండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ మధ్య భాషా పరమైన వైవిధ్యాన్ని ప్రస్తావించారు. సినిమా టైటిల్ లో వెంకటరామయ్య గారి తాలుకా అని ఉందని తాలుకా అంటే తమ ప్రాంతీయులకు అర్థం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంలోనే రాష్ట్రాలుగా కొట్లాడుకున్నా, తెలుగు ప్రజలుగా అందరం కలిసి ఉండాలని కవిత ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే కవిత ఆకాంక్షలను స్వాగతించినా రాష్ట్రాలుగా కూడా ఎందుకు కొట్లాడుకోవడం అంటూ కొందరు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. పక్కా తెలంగాణ వాదిగా తనను తాను నిరూపించుకునేందుకు కవిత ఇటీవల కాలంలో మాట్లాడుతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి బయటకి వచ్చిన తర్వాత సొంతపార్టీ పెట్టుకున్న కవిత తెలంగాణ వాదాన్ని తన ఖాతాలో వేసుకునేందుకు ప్రాంతీయ సెంటిమెంటును రగిల్చేలా ఎక్కువగా మాట్లాడుతున్నారని చెబుతున్నారు. ఈ క్రమంలో ఏపీకి చెందిన అధికార పార్టీ నాయకులు, రాజధాని అమరావతిపై ఆమె గతంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. చిన్నవర్షం పడినా అమరావతి మునిగిపోతుందని కవిత విమర్శలు చేస్తే అక్కడికి రెండు రోజుల్లోనే హైదరాబాద్ ను ఓ వర్షం ముంచెత్తింది. ఈ సమయంలో కవితను ఎక్కువమంది నెటిజన్లు ట్రోల్ చేశారు. ఈ పరిస్థితుల్లో కవిత తన వైఖరి మారిందనేలా తాజాగా చేసిన వ్యాఖ్యలు ఉన్నాయని అంటున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు, సంస్కృతిని కలిపేలా సినిమా పరిశ్రమ ఉండాలని కవిత వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ సందర్భంగా ఆమె తన పాత పంథాలో రాష్ట్రాలుగా కొట్లాడుకుందామనేట్లు మాట్లాడటమే విమర్శలకు తావిస్తోందని అంటున్నారు. రెండు పక్కపక్క రాష్ట్రాలు కలిసిమెలిసి (తరువాయి 2వ పేజీలో)

## ఏపీలో సర్ గడువు తేదీ పొడిగింపు

### ఈసీఐ ఆదేశాలు జారీ..




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం సవరించింది. సర్ గడువును ఈనెల 24 వరకూ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. 2026 జులై 1ను అర్హత తేదీగా నిర్ణయించి సవరణ ప్రక్రియను కొనసాగించనున్నట్లు వెల్లడించింది. సవరించిన షెడ్యూల్‌ను రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఎన్నికల అధికారులను ఈసీ ఆదేశించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. ఇదే గడువులో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా పూర్తి చేయనున్నారు. అనంతరం జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను (డ్రాఫ్ట్) ప్రచురించనున్నారు. ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను సెప్టెంబర్ 28లోగా పరిశీలించి పరిష్కరించాల్సి ఉంటుంది. అనంతరం అక్టోబర్ 3, 2026న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం అధికారికంగా ప్రచురించనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా సవరణలు వంటి ప్రక్రియలు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## దోపిడీ యంత్రాంగంగా విద్యా వ్యవస్థ



న్యూఢిల్లీ : దేశ విద్యా వ్యవస్థ మోసపూరిత దోపిడీ యంత్రాంగంగా మారిపోయిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మండిపడ్డారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తేవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇప్పటికే ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టించారని.. విద్యా వ్యవస్థలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నా ప్రధాని మోదీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మౌనం వహించి జవాబుదారీతనం నుంచి తప్పుకొన్నారని దుయ్యబట్టారు. 'అవినీతి, అన్యాయం, పక్షపాతం, నిజాయితీ లోపించడం.. ఈ నాలుగు పదాలు నేను చెబుతున్నవి కాదు.. దేశంలోని విద్యార్థులు మన విద్యా వ్యవస్థను ఉద్దేశించి వాడుతున్న పదాలు' అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ చేపట్టిన 'ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17న డెహ్రాడూన్‌లో తలపెట్టిన ర్యాలీకి భారీగా తరలిరావాలన్నారు.

## స్వచ్ఛత అన్ని విషయాలలోను ఉండాలి!

గాంధీ గారు అందరికీ మరోసారి గుర్తొచ్చారు. ఆయన ఆశయాలు అమలు మాట ఎలా ఉన్నా,వాటిని నెమరు వేసుకుంటూ 'నీ ఆశయాలు మరిచిపోవడమే మా ఆశయం'అన్నట్టు మొత్తం మీద దేశమంతా పండగలా అందరూ సందడి చేసారు.సంతోషం.ఈ సందర్భంగా స్వచ్ఛతకు ప్రాధాన్యతకు ఇవ్వడం మెచ్చుకో తగ్గ విషయం.ప్రధాని మోదీతో సహా అందరూ చీపుర్లు పట్టారు.ఒకప్పుడు గాడ్గేబాబా చేసినట్టు ఊరు మొత్తం ఊడ్వకపోయినా ఫోటోలు తీసిన పదినిమిషాలు అంతో ఇంతో కొంతయినా ఊడ్చారు.అయితే, స్వచ్ఛత కార్య క్రమం ఒకటి రెండు రోజులతో సరిపెట్టేది కాదు..చెత్త అనేది నిత్యవాడకంలో రోజూ పోగుపడేది.దాన్ని ప్రతీరోజు నిత్యం శుభ్రం చేస్తూనే ఉండాలి.మన నగరంలో కూడా చెత్తకు వాహనాలు వస్తున్నాయి.ప్రజలకు తడిచెత్త,పొడిచెత్తలకు తేడా తెలియటం లేదు.ఎవరూ చెప్పడం లేదు.పొడిచెత్తను రీసైకిలింగ్ చేస్తారని,అంటే మళ్లీ అది వస్తు రూపంలో మారుతుందని చెప్పాలి.అపుడు ప్రజలు వారే వేరు చేసి స్వచ్ఛందంగా ఇస్తారు. అవసరమయితే ఏ వస్తువును ఎలా రీసైకిలింగ్ చేస్తారో ప్రజలకు అర్ధమయ్యేలా వీధుల్లో మిషనరీతో ప్రదర్శించి అవగాహన కల్పించాలి.

మున్సిపాలిటీ వారు ఎరుపు, నీలం, ఆకుపచ్చ రంగులలో వున్న డస్ట్‌బిన్‌లను ఇంటింటా పంపిణీ చేశారు. కానీ వాటిని ప్రజలు నీటి నిల్వ చేసుకోవడం కోసమో మరో దానికో వాడుకుంటున్నారే తప్ప తడి చెత్త, పొడిచెత్తలకు, సూదులు, గాజు వగైరాలు వేరు వేరుగా వేసేందుకు ఉపయోగించడం లేదు. అన్నీ కలిపి ఒక్కదానిలోనే వేస్తూ మిగిలిన రెండింటిని వారు వేరే వాటికి ఉపయోగిస్తున్నారు. ప్రజలకు వాటిని ఉపయోగించే విధానంపై అవగాహన కల్పించాలి. వార్డుల వారీగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి. స్వచ్ఛత విషయంలో స్వచ్ఛంగా ఉండాలి.



- గొర్రెల సత్యవతి, సెల్: 9492387819

## అస్సాగోని తరిమికొట్టాలి - బాధితులను ఆదుకోవాలి

### ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికుల మొర

గోకవరం జూలై 14 జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, గుమ్మళ్ళదొడ్డిలో మంగళవారం అస్సాగో బాధితులు తమ నిరసనను మరొక్కసారి వ్యక్తపరిచారు. అస్సాగో యాజమాన్యం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే యోచనతో చేసుకున్న దరఖాస్తుపై రాజమహేంద్రవరం ఆర్డీవో శివరాముడు నేతృత్వంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో గుమ్మళ్ళదొడ్డి, బావాజీపేట, వెదురుపాక, అచ్యుతాపురం గ్రామాలకు చెందిన స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, కంపెనీ వల్ల ఇప్పటికే తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు తెలియజేశారు.

**కంపెనీ పార్కింగ్ స్థలంలో ఏర్పాటు పై మండిపాటు**

ప్రభుత్వ అధికారులు నిర్వహించాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వ స్థలాలు గాని, ప్రభుత్వ కార్యాలయాలు గాని లేవా అంటూ స్థానికులు మండిపడ్డారు. అస్సాగో కంపెనీకి సంబంధించిన పార్కింగ్ స్థలంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. అధికారులే తమ గ్రామాన్ని అస్సాగో కంపెనీకి అమ్మేశారు అనడానికి కార్యక్రమం నిర్వహణ వేదికే నిదర్శనమని స్థానిక యువత మండిపడ్డారు.

**భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి**

ఇప్పటికే నిత్యం పది లక్షల లీటర్ల వరకు నీటిని భారీ మోటార్ల సహాయంతో భూగర్భ జలాలను కంపెనీలో వినియోగిస్తున్నారని, ఫలితంగా తమ గ్రామంలో బోరు బావులు పనిచేయడం లేదని, తాగు సాగు నీటికి తీవ్ర ఎద్దడి ఏర్పడుతుందని స్థానిక రైతులు అధికారుల ముందు కన్నీటి పర్యంతమయ్యారు.

**నిత్యం 157 టన్నుల కార్బన్డయాక్సైడ్ ఏమవుతుంది**

ఇప్పటివరకు తయారవుతున్న ఇతనాల్ వల్ల సుమారు 157 టన్నుల కార్బన్డయాక్సైడ్ విడుదలవుతున్నట్లు కంపెనీ యాజమాన్యం ఒప్పుకుందని, కానీ ఈ కార్బన్ డయాక్సైడ్ ను పరిసర ప్రాంతాల్లోనే విడిచిపెట్టడం తీవ్ర భయాందోళనకు గురిచేస్తుందని గ్రామస్తులు అధికారులకు వివరించారు. కంపెనీని మరింత విస్తరింప చేస్తే వాయు కాలుష్యంతో పరిసర ప్రాంతం క్యాన్సర్ కారక రోగాలతో నిత్యం మరణాలు సంభవిస్తాయని విద్యావేత్తలు అభిప్రాయం పడ్డారు.

**భారీ శబ్దాలతో భయభ్రాంతులకు గురవుతున్నాము**

రాత్రి సమయంలో కంపెనీ నుండి వస్తున్న భారీ శబ్దాల వల్ల తీవ్ర భయాందోళన గురవుతున్నామని, చిన్నారులు నిద్రపోకుండా ఏడుస్తున్నారని కంపెనీ సమీపంలోని దళిత పేటకు చెందిన మహిళలు అధికారులకు తెలియజేశారు.

**పోలీసుల తీరు పై విమర్శలు**

ఒకపక్క అధికారులు ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చి, తమ అభిప్రాయాలను తెలియజేయాలని ప్రచారం చేస్తే, పోలీసులు మాత్రం దౌర్జన్యంగా కొందరిని హౌస్ అరెస్టులు చేయడంపై గ్రామస్తులు తీవ్రస్థాయిలో పోలీసులను తప్పుపట్టారు. ప్రజాస్వామ్యంలో ఉన్న తమకు తమ సమస్యలను అధికారులకు తెలియజేసుకునే భావ ప్రకటన స్వేచ్ఛ కూడా లేకుండా పోలీసులు ప్రవర్తిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా స్థానికులపై కేసులు పెట్టి బెదిరింపు ధరణిలో పోలీసుల వ్యవహార శైలిని గ్రామస్తులు వ్యతిరేకించారు.

**స్మశానంలో 30మంది కి ఉద్యోగాలు**

కేవలం ఒకరిద్దరి లాభాల కోసం, నాలుగు గ్రామాలను స్మశానాలుగా మార్చి, 30 మందికి ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పడం చాలా దారుణమని స్థానికులు అధికారులకు తెలిపారు. ఐవోసీఎల్, హెచ్పిసిఎల్ ప్లాంట్లను ఆనుకొని నిత్యం నిప్పుల కొలిమితో ఉండే ఇతనాల్ ప్లాంట్ కు ఏ విధంగా అనుమతులు మంజూరు చేశారని, ఆర్డీవో శివరాముడిని స్థానికులు ప్రశ్నించారు.

**దశలవారీగా ఉద్యమం ప్రారంభం**

ఇప్పటికే ఉన్న కంపెనీ వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ కంపెనీని ఇక్కడి నుండి తరలించడానికి త్వరలో దశలవారీగా ఉద్యమాన్ని తిరిగి ప్రారంభిస్తామని, కంపెనీ సామర్థ్యాన్ని పెంచడానికి ఏ విధమైన అనుమతులు ఇవ్వకూడదని అధికారులకు తెలియజేశారు.

**ఆర్డీవో ఎదుట బాధితుల నిరసన**

తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఆర్డిఓ శివరాముడికి తెలియజేసిన అనంతరం, స్టేజిపైనే గుమ్మళ్ళదొడ్డికి చెందిన కొందరు నిరసన గళాన్ని విడిపించారు. కంపెనీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అప్రమత్తమైన పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు.

**కార్యక్రమం మధ్యలోనే వెనుదిరిగిన బాధితులు**

కంపెనీ సమీప గ్రామాలకు చెందిన బాధితులు అందరూ ప్రజాభిప్రాయసేకరణలో పాల్గొని, తమ సమస్యలను అధికారులకు తెలియజేసిన వెంటనే కార్యక్రమాన్ని వ్యతికిస్తూ, నినాదాలు చేసుకుంటూ, సభా ప్రాంగణం నుండి వెనుదిరిగారు. దీనితో కార్యక్రమం రసాభాసగా మారింది.

**అస్సాగో సిబ్బంది కుప్పిగంతులు బట్టబయలు అయ్యాయి**

ప్రజాభిప్రాయ సేకరణలో అస్సాగో సిబ్బంది కుప్పిగంతులు బట్టబయలు అయ్యాయి. ఈ కంపెనీతో తమకు చాలా లాభాలు ఉన్నాయని గుమ్మళ్లదొడ్డికి చెందిన ఒక మహిళ మాట్లాడటానికి ప్రయత్నించగా, బాధితులు అడ్డుకున్నారు. ఆ మహిళ అదే కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తుందని, వారందరికీ కంపెనీ యాజమాన్యం ముందుగానే స్క్రిప్ట్ రాసి ఇచ్చిందని అధికారులకు తెలియజేశారు. దీంతో ఆ మహిళతో పాటుగా, అచ్చుతాపురం కి చెందిన మరొక ఉద్యోగి మాట్లాడకుండానే వెనుతిరిగాడు. కంపెనీ సిబ్బంది ఇంత దిగజారి ప్రవర్తించడం పట్ల అధికారులు సైతం సైలెంట్ గా ఉండిపోయారు.

**విందు భోజనాలతో మెప్పు పొందే ప్రయత్నం**

అస్సాగో సిబ్బంది మాత్రం, ప్రజాభిప్రాయ సేకరణలో తీవ్ర విమర్శలు ఎదుర్కొని, గ్రామాలను స్మశానాలుగా మార్చద్దని స్థానికులు కన్నీటి పర్యటమైనప్పటికీ, తమ బాస్ మెప్పుకోసం ఒకరిద్దరు ఉద్యోగులు విందు భోజనాలు ఏర్పాటు చేసి, గ్రామస్తులను తినమని బ్రతిమాలారు. స్థానికులు తినకపోవడంతో, ప్రధాన రహదారిపై వెళ్లే ప్రయాణికులను ఆపి మరీ భోజనాలు పెట్టారు.

## ప్రజాభిప్రాయ సేకరణలో విన త పత్రాలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ

అస్సాగో ప్రజాభిప్రాయ సేకరణ వేదికపై రాజమహేంద్రవరం ఆర్డీవో వారికి కాంగ్రెస్ పార్టీ గోకవరం మండల అధ్యక్షులు గుర్రాల రత్నజీరావు, బ్లాక్ టు కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లం బాపిరాజు, కాకినాడ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండా శ్రీను, జిల్లా కాంగ్రెస్ సభ్యులు మాసారపు అప్పారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏగుపాటి మహేష్ బాబు తదితరులు గుమ్మల దొడ్డి సర్పంచ్ శరకడం మురళి, ప్రముఖ న్యాయవాది చందాసు చినబాబు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ అబిరెడ్డి చిన్ని, అధికారి కృష్ణ ప్రసాద్,కొణతాల శ్రీను, తిరుమల సత్యనారాయణతో కలిసి వినతి పత్రం సమర్పించి అదే వేదికపై "అస్సాగోవద్దు -- ఆరోగ్యం ముద్దు" అనే నినాదాలతో నిరసన తెలియజేశారు..

## రెండు రాష్ట్రాల ప్రజలు కలిసే ఉండాలి

(1వ పేజీ తరువాయి) పనిచేయడం ద్వారా అభివృద్ధి చెందే అవకాశం లేదా? అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ఏర్పాటై సుమారు 12 ఏళ్లు అవుతున్నా, ఇప్పటికీ ఆంధ్రులపై ద్వేషం రగిల్చేలా కొందరు మాట్లాడుతుండడాన్ని నెటిజన్లు ఎత్తిచూపుతున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు, వాతావరణం ఎక్కువ కాకుండా నిరోధించేలా ఉభయ రాష్ట్రాలకు చెందిన ముఖ్యనేతలు వ్యవహరించాల్సివుంటుందని సూచిస్తున్నారు. కానీ, కొందరు నేతలు తమ అస్థిత్వం కోసం రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రగిల్చేలా వ్యాఖ్యలు చేస్తుంటారని పరోక్షంగా కవితపై నెటిజన్లు విమర్శలకు దిగుతున్నారు. మొత్తానికి చాలా కాలం తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల వారు కలిసి ఉండాలనే ఆకాంక్ష వ్యక్తం చేయడం ద్వారా కవిత నెటిజన్లను ఆకర్షించారని అంటున్నారు.

## అక్రమ ఫ్లెక్సీలపై జరిమానాలు తప్పవు

### కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్చరిక



కాకినాడ సిటీ జూలై 14 జి ఎస్ బి వార్త : నగరంలో నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా జరిమానాలు విధిస్తామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి. సత్యనారాయణ హెచ్చరించారు. మంగళవారం ఉదయం ఆయన నగరంలోని 38వ డివిజన్ పరిధిలోని మల్లయ్య అగ్రహారం, ఎల్విన్‌పేట ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించగా వార్డ్ జనసేన ఇంచార్జ్ ఆకుల శ్రీనివాస్ అక్కడ పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలో అక్రమ ఫ్లెక్సీలను అధికారులు తొలగించడం జరుగుతుందని అన్నారు. ఈ ఫ్లెక్సీలు వల్ల పర్యావరణానికి హాని కలిగించేలా మళ్లీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని కమిషనర్ స్పష్టం చేశారు. ఎల్విన్‌పేటలో చెత్తాచెదారంతో నిరుపయోగంగా మారిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని వెంటనే శుభ్రపరిచి, ప్రజాధనం వృథా కాకుండా ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రాంతంలో వీధి కుక్కల సమస్యపై స్పందిస్తూ.. ప్రత్యేక బృందాల ద్వారా నియంత్రణ చర్యలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. వర్షాకాల ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు తాగునీటి విషయంలో అప్రమత్తంగా ఉండి, నీటిని కాచి తాగాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే మున్సిపల్ అధికారులను సంప్రదించాలన్నారు. నగరంలో డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్య సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, నగరాభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## కాకినాడలో ఘనంగా బండి నీహార్ అక్షయ్ పుట్టినరోజు వేడుకలు

### అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నసంతర్పణ

కాకినాడ సిటీ జూలై 14 జి ఎస్ బి వార్త : నగరంలోని 49వ డివిజన్ కూటమి నాయకురాలు బండి భోగేశ్వరి తనయుడు బండి నీహార్ అక్షయ్ పుట్టినరోజును పురస్కరించుకుని రాజీవ్ గృహకల్పలోని అన్న క్యాంటీన్ నందు పేదలకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి భోగేశ్వరి మాట్లాడుతూ.. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ, సుపరిపాలనతో ముందుకు దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని, కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉంటూ ప్రజలకు మరింత సుపరిపాలనను అందించాలనిఆమెఆకాంక్షించారు. పేదవాడి కడుపు నింపుతున్న అన్నా క్యాంటీన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది పేద ప్రజలు ప్రతిరోజు ముఖ్యమంత్రిని తలుచుకుంటూ, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం చేయడం చాలా సంతోషకరమని ఆమె పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు నాని, బండి సుజాత, దారపు శిరీష, గొల్లపల్లి కుమారి, సబ్బే దీప్తి తదితరులు పాల్గొన్నారు.



## అదనపు యూనిట్ కి అనుమతులు కాదు! అసలు పరిశ్రమనే ఇక్కడి నుండి తరలించాలి

### ప్రజాభిప్రాయ సేకరణలో ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకు వీరాంజనేయులు డిమాండ్

### ముక్తకంఠంతో అస్సాగో పరిశ్రమను వ్యతిరేకించిన బాధిత గ్రామాల ప్రజలు




గోకవరం జూలై 14 జిఎస్బి వార్త : అస్సాగో ఇథనాల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు నేపథ్యంలో గోకవరం మండలం గుమ్మల దొడ్డి గ్రామంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ మీటింగ్ కు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం , ఏఐఎఫ్ టు యు, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి), పిడిఎస్యు (విజృంభణ) ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాన్ని రిప్రజెంటేషన్ ద్వారా ఇవ్వడం జరిగింది. ప్రజా సంఘాల ఐక్యవేదిక తరపున ఏపీఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు ప్రజల తరఫున పరిశ్రమ నిర్మాణం పై అభిప్రాయాన్ని సూటిగా చెప్పారు. అనంతరం ప్రజలు పెద్ద ఎత్తున ఉద్వేగ భరితంగా" అస్సాగో వద్దు, ప్రాణాలే ముద్దు" అంటూ ప్రజలు నినదించారు. అనంతరం సభను బాయ్కాట్ చేసి ఒకేసారి ప్రజలందరూ సభ వేదిక నుండి బయటకు వచ్చి పెద్ద ఎత్తున అస్సాగో పరిశ్రమకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు వీరాంజనేయులు మాట్లాడుతూ ఉన్న ఫ్యాక్టరీ తోనే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, కొత్తగా రెండు లక్షల నుండి మూడు లక్షల లీటర్ల ఆల్కహాల్ సామర్థ్యాన్ని పెంచడానికి అనుమతులు కోరడం దారుణం అన్నారు. ఇప్పటికే గుమ్మల దొడ్డి, వెదురుపాక, అచ్చుతాపురం, బాబాజీ పేట గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటిపోయి, సాగునీరు, తాగునీరు అందక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. శబ్ద కాలుష్యం, గాలి, నేల కలుషితమైపోయి, దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. ఉన్న పరిశ్రమతోనే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే, ఇప్పుడు కొత్తగా మరో యూనిట్ను నిర్మాణం చేయడానికి ప్రయత్నించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల పక్షాన నిలవవలసిన ప్రభుత్వాలు పోలీస్ బలంతో ప్రజలని భయాందోళనకు గురిచేసి ప్రజల తరఫున పోరాడుతున్న నాయకులను హౌస్ అరెస్టులు చేసి, ప్రజలకు సరైన సమాచారం లేకుండా కంపెనీకి దగ్గరలో ప్రజాభిప్రాయ సేకరణ మీటింగ్ పెట్టి నాంకః కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. అయినప్పటికీ సమాచారం తెలుసుకున్న ప్రజలు మీటింగ్ ప్రాంతానికి చేరుకుని ముక్తకంఠంతో అస్సాగో పరిశ్రమను వ్యతిరేకించారు. ఈ ఇథనాల్ పరిశ్రమ వలన ఆహార భద్రత దెబ్బతింటుందన్నారు. ప్రజల ఆరోగ్యం దెబ్బతీసే కాలుష్యకారక అస్సాగో పరిశ్రమను అక్కడ నుండి తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల్ని సమీకరించి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, పిడిఎస్యు (విజృంభణ) రాష్ట్ర కన్వీనర్ కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కే రామలింగేశ్వరరావు, డాన్ శ్రీను, వెంకట్ తదితరులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.



## నందరాడ గ్రామంలో ఘనంగా కంబాల కానుక వనితల వేడుక కార్యక్రమం

### 700 మంది మహిళలకు పట్టు చీరలు ఉచితంగా పంపిణీ




గోకవరం జూలై 14 జిఎస్బి వార్త : తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం నందరాడ గ్రామంలో కంబాల కానుక వనితల వేడుక చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గ్రామంలోని 700 మంది మహిళలకు ఉచితంగా పట్టు చీరలను పంపిణీ చేసారు. తొలిత ఆయనకు గ్రామస్తులు, మహిళలు, ఆలయాల కమిటీ సభ్యులు, అభిమానులు జై కంబాల నినాదాలతో, పూల వర్ష కురిపిస్తూ ఘన స్వాగతం పలికి, శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. గ్రామంలో అమ్మవారి దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో 700 మంది మహిళలుకు నేరుగా కంబాల శ్రీనివాసరావు పట్టు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో హైందవ చైతన్యాన్ని పెంపొందించేందుకు, మన ధర్మం విలువలను సమాజంలో విస్తరించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు, యువత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిధిలావ్యవస్థలో మారుతున్న పాలిటెక్నిక్ కళాశాల

### కారంసురేష్ బాబు టిడిపిమాజీ మండల అధ్యక్షులు

రంపచోడవరం జూలై 14 జి ఎస్ బి వార్త : పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలో పోలవరం పంచాయతీ జాగరంపల్లి పరిధిలో ప్రభుత్వ ఆదర్శ ఆశ్రమ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభించడం జరిగింది. నేటికీ ఫ్యాకల్టీ నియమించక ఎలక్ట్రికల్, మెకానికల్ కోర్సులకు సంబంధించిన భవనం ఫ్యాకల్టీ లేక, విద్యార్థులు లేక కొత్త భవనం శిధిలావ్యవస్థలో మారుతుందని అధికారులు స్పందించి గిరిజన ప్రాంతంలో టెక్నికల్ కోర్స్ ఎంతగానో అవసరమని మైదాన ప్రాంతంలో వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడడం జరుగుతుందని అధికారులు స్పందించి ప్రభుత్వానికి నివేదిక అందజేసి శిధిలా వ్యవస్థల మారుతున్న పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధారించాలని కారం సురేష్ బాబు అధికారులకు ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుంది.



# ప్రపంచ జనాభా దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా అవగాహన ర్యాలీ



కాకినాడ సిటీ జూలై 14 జి ఎస్ బి వార్త : ప్రపంచ జనాభా దినోత్సవ ప్రచార వారోత్సవాలు 11 జూలై 2026 నుండి 18 జూలై 2026 సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జె. నరసింహ నాయక్ ఆద్వర్యంలో మంగళవారం ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా డా. నాయక్ మాట్లాడుచు 2026 సంవత్సరపు థీమ్ "పిల్లల మధ్య సరైన విరామం పాటిద్దాం --ఆరోగ్యవంతమైన,సంతోషకరమైనకుటుంబాన్ని నిర్మిద్దాం." థీమ్ ద్వారా పిల్లల జననాల మధ్య సరైన విరామం పాటించడం వల్ల తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు కుటుంబ సంక్షేమం, పిల్లల పోషణ, విద్య మరియు కుటుంబ ఆర్థిక స్థిరత్వం కూడా మెరుగుపడుతుందనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేసారు. ప్రచార కార్యక్రమం లక్ష్యాలు గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయ విరామాన్ని ప్రోత్సహించడం. మాతా--శిశు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం. కుటుంబ నియంత్రణ సేవలపై అవగాహన మరియు వినియోగాన్ని పెంచడం. పునరుత్పత్తి ఆరోగ్యానికి సంబంధించిన సమాచార ఆధారిత నిర్ణయాలను ప్రోత్సహించడం.ఆధునిక గర్భనిరోధక పద్ధతుల అవసరం అధికంగా ఉన్న జిల్లాలు మరియు యుక్తవయస్సులో గర్భధారణలు అధికంగా నమోదవుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం.భారతదేశం, ఆంధ్రప్రదేశ్ మరియు కాకినాడ జిల్లాలో జనాభా ధోరణులు:ఐక్యరాజ్యసమితి తాజా అంచనాల ప్రకారం భారతదేశ జనాభా 147 కోట్లకు పైగా చేరుకొని ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలిచింది. 2047 నాటికి ఇది సుమారు 165 కోట్లకు చేరుతుందని అంచనా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంచనా జనాభా 5.37 కోట్లు కాగా, 2011 జనాభా లెక్కల అనంతర వృద్ధి ధోరణి ఆధారంగా 2047 నాటికి రాష్ట్ర జనాభా 5.41 కోట్లకు చేరే అవకాశం ఉంది.కాకినాడ జిల్లా అంచనా జనాభా 20.92 లక్షలు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో దశాబ్ద జనాభా వృద్ధి రేటు 5.1% కాగా, ప్రస్తుతం ఉన్న వార్షిక వృద్ధి రేటు (0.5%) ఆధారంగా 2047 నాటికి జిల్లా జనాభా 23.5 లక్షలకు చేరుతుందని అంచనా. మొత్తం సంతానోత్పత్తి రేటు ప్రస్తుతం భారతదేశ మొత్తం సంతానోత్పత్తి రేటు 1.91, ఆంధ్రప్రదేశ్‌లో 1.50, కాకినాడ జిల్లాలో 1.50 గా ఉంది. ఇది జనాభా స్థిరీకరణ మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలులో సాధించిన పురోగతిని ప్రతిబింబిస్తుంది.జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1.5 టిఎఫ్ఆర్ తో ప్రత్యామ్నాయ స్థాయి అయిన 2.1 కంటే తక్కువ స్థాయిలో కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పత్తి ఆరోగ్య సేవలను బలోపేతం చేయడం, సమాచార ఆధారిత కుటుంబ నియంత్రణ ఎంపికలను ప్రోత్సహించడం, గర్భధారణల మధ్య సరైన విరామాన్ని ప్రోత్సహించడం మరియు సమగ్ర గర్భనిరోధక సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది.అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుటుంబ నియంత్రణ భావనకు బదులుగా "జనాభా సంరక్షణ మరియు నిర్వహణ అనే వినూత్న విధానాన్ని ప్రవేశపెట్టి, భవిష్యత్తులో జనాభా సమతుల్యతను పరిరక్షించేందుకు చర్యలు చేపడుతోంది.

ప్రపంచ జనాభా దినోత్సవం--2026 సందర్భంగా ప్రజల్లో కుటుంబ సంక్షేమం, పునరుత్పత్తి ఆరోగ్యం మరియు పిల్లల మధ్య సరైన విరామం అవసరంపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యవంతమైన కుటుంబాలు, ఆరోగ్యకరమైన సమాజం మరియు స్థిరమైన అభివృద్ధిని సాధించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ఆరోగ్యవంతమైన కాకినాడ జిల్లా నిర్మాణానికి తోడ్పడాలని కోరుతున్నాము. అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డి.ఐ.ఒ.డా.కె.వి.సుబ్బరాజు, డి.ఎం.ఒ.డా.ఐ.ప్రభాకర్. పెద్దాపురం పి.ఒ.డా.ఎన్.ప్రశాంతి, ఎపిడిమోలోజిస్ట్ డా.జి.ప్రిన్సి బెన్నెట్, హెచ్.ఇ.ఇ.ఒ. కె.సూర్యచంద్రరావు, డిప్యూటీ డెమోకె.కృష్ణప్రసాద్,డి.పి. హెచ్.ఎన్.ఒ. టి.నీలవేణి, డిప్యూటీ యస్.ఒ. స్వరూప్, కార్యాలయ సిబ్బంది, సి. హెచ్.ఒ.లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా మరిడమ్మ తొలి జాగరణ ఉత్సవం...

## డిసిసిబి చైర్మన్ చే ప్రారంభం



పెద్దాపురం, జూలై 14, జి ఎస్ బి వార్త : పెద్దాపురం ప్రజల ఇలవేల్పు దేవత అయిన శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాడ మాస ఉత్సవాలు ఆలయ తొలి జాగరణ ఉత్సవంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ జాగరణ ఉత్సవాలను జనసేన జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ప్రారంభించారు. ఈనెల 14వ తేదీ నుంచి ఆగస్టు 19వ తేదీ వరకు సుమారు 45 రోజులు పాటు జరిగే ఆషాడ మాస ఉత్సవాలకు ఘనంగా ప్రారంభం జరిగింది. ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కే విజయలక్ష్మి, వంశపారంపర్య ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష కుటుంబీకుల ఆధ్వర్యంలో తొలి జాగరణ ఉత్సవం అతి వైభవంగా నిర్వహించారు. చింతపల్లి శ్రీహర్ష దంపతులు వారి కుటుంబం నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించగా డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచిన పల్లకిని మోస్తూ ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం రాత్రి అంతా తెల్లవారే వరకు ఈ జాగరణ ఉత్సవాలు పెద్దాపురం పురవీధుల్లో కొనసాగే ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణతో ఆలయ పరిసర ప్రాంతాలని దేదీప్యమానంగా వెలిగిపోగా జాగరణ ఉత్సవంలో అమ్మవారి కోసం సిద్ధం చేసిన హంస వాహనం, ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటుచేసిన కృత్రిమ ఎడ్ల బండి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జాతర ఉత్సవాలను తిలకించేందుకు పెద్దాపురం సామర్లకోట పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలి రావడంతో ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పెద్దాపురం డిఎస్పి ఏబిజీ తిలక్ ఆధ్వర్యంలో సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్ఐ పాపారావులు వారి సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. అడుగడుగునా మరిడమ్మ అమ్మవారికి ప్రజలు హారతులు పడుతూ, కొబ్బరికాయలు కొడుతూ ఆనందంతో పూజాతికాలు చేపట్టారు. ఇంకా ఆలయ సిబ్బంది, రెవెన్యూ మున్సిపల్, సిబ్బంది, విద్యుత్ సిబ్బంది రాత్రంతా జాగరణలో పాల్గొని ప్రజలకు విశేష సేవలు అందించారు. ఉత్సవాల్లో దేవాదాయశాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికుల పై కూటమి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ...

## ఆందోళన కార్యక్రమం లో తాటిపాక మధు



సామర్లకోట, జూలై 14, జి ఎస్ బి వార్త : రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా ఉంచే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని వీరిపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు విమర్శించారు. మంగళవారం స్థానిక సామర్లకోట మున్సిపాల్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం సామర్లకోట నేత కిషోర్ నాయకత్వంలో పట్టణ సమస్యలపై పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. అంతకు ముందు ఏఐటీయూసీ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ గంటసమయం పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు వద్ద ఆందోళనలు చలో విజయవాడ నిర్వహించిందని అయిన ఈ ప్రభుత్వానికి బుద్ది రాలేదని మండిపడ్డారు. సామర్లకోట మున్సిపాలిటీ లో కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వారి సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఆప్కాస్ పారిశుధ్య కార్మికులను, పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాల 36వేలు మంచి మంజూరు చేయాలని, పెరుగుతున్న జనాభా కనుగుణంగా అదనపు సిబ్బందిని నియమించాలని మధు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మిక సంఘా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళన చేసిన ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కార్మికులను పర్మినెంట్ చేయమంటే ప్రైవేటీకరణకు మొగ్గుచూపుతోందన్నారు. పాశుధ్యం పనులు ప్రైవేటుకరిస్తే ఈ ప్రభుత్వానికి పతనం ప్రారంభమైనట్లేని ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పారిశుధ్యం కార్మికులు దుర్భరమైన, దుర్వాసన, హీనమైన విధులు నిర్వహిస్తారని, అటువంటి వారికి కనీసం గ్లౌజులు, మాస్కులు, యూనిఫారం మంజూరు చేయడం లేదని, పనిముట్లు కొరత తీవ్రంగా ఉందని, డెత్, రిటైర్మెంట్ పోస్టులను భర్తీ చేయడం లేదని, పెరుగుతున్న జనాభాగా అనుగుణంగా సిబ్బందిని పెంచాలంటే టెంపరరీ పోస్టులు నియమిస్తున్నారని, టెంపరరీ పోస్టుల వల్ల కార్మికులు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. నైట్ శానిటేషన్ పనులకు కొత్త సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. పిఠాపురం పురపాలక సంఘంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా జీతాలు మంజూరు చేయలేదని, టెంపరరీ పోస్టులు కాకుండా పర్మినెంట్ పోస్టులు నియమించాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, పక్క గృహాల నిర్మించాలని కాలనీలు ఏర్పాటు చేయాలని, పర్మినెంట్ కార్మికులకు 12వ పిఆర్సి తక్షణమే విడుదల చేయాలని, సామర్లకోట ఆప్కాస్ డ్రైవర్లు చేత డ్రైవర్లు పనులు చేయిస్తున్నారని, డ్రైవర్లగా ప్రత్యేక పోస్టులు నియమించాలని, స్పెషల్ శానిటేషన్ కార్మికులను ఆప్కాస్ లో విలీనం చేయాలని, టాయిలెట్ కార్మికులకు రూ. 15 వేల రూపాయలు జీతాలు మంజూరు చేయాలని, ఆప్కాస్ కార్మికుల పర్మినెంట్కై తదితర డిమాండ్ల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పెదిరెడ్ల సత్యనారాయణ, కె బోదకొండ, బొత్స శ్రీనివాస, ఆనంద రావు మల్లి లక్ష్మి, బొత్స శీను, ధనాల సతీష్, శ్రీనివాస్, సుబ్బలక్ష్మి, కౌలు శీను, కుమార్, నిమ్మకాయల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# చేతులు కట్టొద్దు.. కాళ్లు పట్టుకోవద్దు...

## తహశీల్దార్ వినూత్న ఆలోచన




పెద్దాపురం, జూలై 14, జి ఎస్ బి వార్త : పెద్దాపురం తహసిల్దార్ శ్రీనివాస్ వినూత్న ఆలోచనలకు కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు ఫిదా అవుతున్నారు. కార్యాలయంలో, కార్యాలయం బయట ఎవరు చెప్పులు విడిచిపెట్టడం గాని, చేతులు ఎత్తి దండం పెట్టడం గానీ, ఏడవడం కానీ, కాళ్లు పట్టుకోవడం గాని చేయరాదని, ఓ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ రీతిగా గతంలో ఎన్నడు బోర్డులు ఏర్పాటు చేయలేదని, నూతనంగా వచ్చిన తహసిల్దార్ ఈ విధంగా ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసి మనమందరము సమానమేనని ఆయన చాటుతున్న నినాదం పట్ల కార్యాలయానికి వస్తున్న ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే ప్రజలతో సఖ్యతగా మసులుకుంటూ, అర్జీ దారుల గోడును విని సత్వర పరిష్కారం కోసం సిబ్బందితో మాట్లాడి పనులు చేయిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా పెద్దాపురం తహసిల్దార్ శ్రీనివాస్ తీసుకున్న నిర్ణయం మంచిదని పలువురు ప్రజలు అంటున్నారు.

# త్వరగా వారినాట్లు పూర్తి చేసుకోవాలి



సామర్లకోట, జూలై 14, జి ఎస్ బి వార్త : "ఎల్ నినో" ప్రభావంతో వాతావరణంలో మార్పులు దృష్ట్యా వరి రైతులు ఈ ఏడాది వారినాట్లు త్వరగా పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వంగపండు మురలీధర్ పిలుపునిచ్చారు. ఖరీఫ్ 2026 సీజన్ కి సంబంధించి పొలం పిలుస్తుంది కార్యక్రమం సామర్లకోట మండలంలో మంగళవారం ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి మురలీధర్ అచ్చంపేట గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా "ఎల్ నినో" గురించి రైతులకు ఆయన వివరించారు. "ఎల్ నినో" కారణంగా తక్కువ వర్షాలు అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని, అందుకని రైతులందరూ త్వరగా నాట్లు పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే ఈ ఏడాది ఈ పంటలో నమోదు అయిన, అవ్వబోతున్న భూ యజమానులు, కౌలు రైతులు "ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన" కింద వరి పంటకు పంటల బీమా చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఈ సంవత్సరం కాకినాడ జిల్లాను ఐసీఐసీఐ లంబార్డు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి ఇచ్చినట్టు చెప్పారు. బ్యాంకులో రుణం తీసుకున్న రైతులు సంబంధించిన బ్యాంకు మేనేజర్ లేదా ప్రాథమిక సహాయ సంఘ ముఖ్య నిర్వహణ అధికారి ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్, ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్ తీసుకుని ఎకరాకు వరి పంటకు రూ. 760 ప్రీమియం చెల్లించి పంటలు బీమా చేయించుకోవాలని వరి రైతులకు ఆయన సూచించారు. పంటల బీమా నమోదుకు రుణం పొందని రైతులు రైతు స్వీయ ధ్రువీకరణ పత్రం (పంట మరియు విత్తన విస్తీర్ణం ధ్రువీకరణ పత్రం) తో పాటు ఆధార్, భూమి పాస్ బుక్, మొబైల్ నెంబర్ తో "నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్" పోర్టర్ లో లేదా "కామన్ సర్వీస్ సెంటర్" లో నమోదు చేసుకోవచ్చు నన్నారు. ఖరీఫ్ పంటలు బీమా వరి పంటకు నమోదుకు చివరి తేదీ ఆగస్టు 15 వ తేదీ అన్నారు. పంటల భీమా నమోదుకు రైతు గుర్తింపు సంఖ్య (11 అంకెలు) కలిగి ఉండాలని, లేనివారు దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించాలని రైతులకు సూచించారు. రైతులకు కావలసిన ఎరువులు సామర్లకోట మండలంలో ఉన్న 8 సొసైటీలో, ప్రైవేట్ డీలర్స్ వద్ద ఉంచడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ ఫ్రేమ్ వర్క్ యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకునే విధానం గురించి వివరించారు. అదేవిధంగా జీవన ఎరువులైన ఫాస్ఫరస్ సాల్యుబిలైజర్ బాక్టీరియా, పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా , అజోస్పిరిల్లమ్ బ్యాక్టీరియా గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఏఈవో కమల ,రూప విఎవ నవాజ్, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో రోగులకు ఓటిపి ఇబ్బందులు



సామర్లకోట, జూలై 14, జి ఎస్ బి వార్త : సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో మొబైల్ ఓటిపి విధానం వలన రోగులకు ఇబ్బందులు తప్పడం లేదని రోగులు వాపోతున్నారు. వైద్య సేవలకు మొబైల్ ఓటిపి, అలాగే వైద్య పరీక్షల అనంతరం మందుల కౌంటర్ వద్ద మళ్లీ ఓటిపి వస్తేనే వైద్య సేవలు, మందులు లభిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఓటిపి రాకుంటే గంటల తరబడి వైద్య సేవలకు మందులకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. దీనిపై మాజీ కౌన్సిలర్ నేతల హరిబాబు స్పందిస్తూ ఓటిపి పద్ధతి వల్ల ప్రజలు ఇబ్బంది పడటం దారుణమన్నారు. ఓటిపి పద్ధతిని రద్దు చేయాలని, ఆధార్ నెంబర్ నమోదు చేసుకుని వైద్య సేవలు మందులు అందించి ప్రభుత్వ వైద్యం ప్రజలకు సులభతరంగా అందుబాటులోకి తీసుకు రావాలని ఈ సందర్బంగా హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రంపయర్రంపాలెంలో 720 మంది మహిళలకు పట్టు చీరలు కానుక..

## కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ...



గోకవరం జులై 14: జి ఎస్ బి వార్త : గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామంలో కంబాల కానుక వనితలకు వేడుక పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం ఆధ్వర్యంలో గ్రామ యువత, నాయకులు, కార్యకర్తలు కలిసి బైక్ ర్యాలీగా ప్రాంగణం వరకు తీసుకువెళ్లారు. అనంతరం గ్రామస్తులు, ఆలయాల కమిటీ సభ్యులు, అభిమానులు పూలవర్ష కురిపిస్తూ మహిళలు హరతులు పడుతూ ఘన స్వాగతం పలికి, శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. గ్రామంలోని పలు ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలకు తొలితగా పట్టు చీరలను సమర్పించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా 720 మంది మహిళలకు పట్టు చీరలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవస్థకు మూలస్తంభాలని, వారి సంక్షేమం, గౌరవం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. మహిళా భక్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావడం కోసం గత మూడేళ్ల నుంచి ఆషాఢ, శ్రావణ మాసాల్లో మహిళలకు పట్టు చీరలు, బంగారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సేవే తన లక్ష్యమని, సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాభిప్రాయ సేకరణలో నిర్బంధించటం తగదు

## పాటం శెట్టిసూర్యచంద్ర

అస్సాగో ఇథనాల్ పరిశ్రమ రెండు లక్షల లీటర్ల నుండి మూడు లక్షల లీటర్ల ఇథనాల్ తయారీ అభివృద్ధి కోసం ఆ ప్రాంత భూమిలో నుండి పది లక్షల లీటర్ల నుండి 15 లక్షలు లీటర్ల నీరు తీసుకోవడానికి మరియు ప్రస్తుతం గాలిలో వదులుతున్న 156 టన్నుల కార్బన్ డయాక్సైడ్ (జూ2) పరిమితిని 225 టన్నులు కార్బన్డయాక్సైడ్ గాలిలో వదలటానికి జరిగే ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలో ప్రజల పక్షాన మాట్లాడే మమ్మల్ని కదలకుండా నిర్బంధించడం, కట్టడి చేయటం,అణచివేయడం దుర్మార్గం మరోతి శివ గణేష్ పాటంశెట్టి సూర్యచంద్ర జగ్గంపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి



# వైసీపీ, కూటమి శ్రేణుల బాహా బాహీ

**రామవరం లో ఉద్రిక్తత - మాజీ ఎమ్మెల్యే అరెస్ట్, విడుదల**



అనపర్తి జులై 14 (జి ఎస్ బి వార్త) : రామవరం లోని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి ఇంటికి పరామర్శ కోసం వైసీపీ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి చేరుకున్నారు. అలాగే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూడా కూటమి శ్రేణులతో కలిసి కృష్ణారెడ్డి ని పరామర్శించడానికి బయలుదేరడంతో వైసీపీ శ్రేణులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ,కూటమి శ్రేణుల మధ్య కవ్వింపు చర్యలు చోటు చేసుకోవడంతో రామవరం గ్రామంలో ఉద్రిక్త కర పరిస్థితి ఏర్పడింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపు లోకి తెచ్చారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని కొందరు వైసీపీ శ్రేణులను అదుపులోకి తీసుకుని కడియం పోలీస్ స్టేషన్ కు తరలించి అనంతరం విడుదల చేశారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన విజయవంతం కావడంతో ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో అరాచకం జరిగిపోతుందంటూ మాట్లాడుతున్నారు అన్నారు. అందుకే రామవరం గ్రామంలో హై డ్రామా సృష్టించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు వైకాపా నాయకుడిని పరామర్శిస్తే విషయం బయట పడుతుందని తెలిసి తన ఇంటికి రావద్దు అంటూ వైకాపా నాయకుడు తనకు చెప్పడం జరిగిందన్నారు. ఈ ఘటనతో వైసీపీ నాయకుల డ్రామాలు మరొకసారి బయటపడ్డాయి అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం రామవరం, కుతుకులూరు గ్రామాల్లో జూలై 12వ తేదీ ఆదివారం అర్ధరాత్రి పలువురు వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఇళ్లపై అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రౌడీ మూకలు దాడులు చేశారన్నారు బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు తాను మంగళవారం రామవరం గ్రామం చేరుకోవడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించకుండా పోలీసులు తమను అడ్డుకున్నారని తెలిపారు. ముందస్తు షెడ్యూల్‌లో లేకపోయినా తన రాక తెలుసుకుని సబ్బెళ్ల కృష్ణారెడ్డి ని పరామర్శించటానికి వెళ్లేందుకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రయత్నం చేశారని సూర్యనారాయణ తెలిపారు. దాడులకు కారణమైన వారే బాధితుల ఇళ్లకు ఎందుకు వస్తున్నారు?" అంటూ సబ్బెళ్ల కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం నప్పటికీ ఎమ్మెల్యే పరామర్శకు వెళ్లేందుకు పూనుకున్నారని మాజీ ఎమ్మెల్యే వివరించారు. ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,అలాగే ఘటన సమయంలో స్పందించని స్థానిక పోలీసు అధికారుల పాత్రపై విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# అస్సాగో ఇండస్ట్రీపై ప్రజాభిప్రాయ సేకరణ



గోకవరం, జులై 14 (జి ఎస్ బి వార్త) : గుమ్మళ్లదొడ్డి గ్రామ పరిధిలోని లిఅస్సాగో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లి సంస్థ తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 200 KLPD నుంచి 300 KLPDకి విస్తరించేందుకులి నిర్వహించిన ప్రజా విచారణ కార్యక్రమం సంబంధిత అధికారుల సమక్షంలో జరిగింది. ఈ ప్రజా విచారణకు లిఆర్‌డీవో గారు, లిలిపిపీ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ వేదం, లిలిజాయింట్ డైరెక్టర్ ,ఎంఆర్ఓ హాజరై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. ప్రజా విచారణ సందర్భంగా గుమ్మళ్లదొడ్డి గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు స్థానిక ఉపాధి అవకాశాలు, వాసన, శబ్ద కాలుష్యం, బోర్‌వెల్ నీటి వినియోగంపై తమ అభ్యంతరాలు, సందేహాలను వ్యక్తం చేశారు. ఈ అంశాలపై అస్సాగో ఇండస్ట్రీస్ యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. విస్తరణ అనంతరం స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. అలాగే వాసన నివారణ కోసం ఆధునిక లి వాసన చికిత్స గాంశింతి తీమ్ఎవత్ పరికరాలనులిలి ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు వివరించింది. భూగర్భ జలాలను వినియోగించకుండా లిపుష్కర కాలువ నుంచి ఉపరితల జలాలను వినియోగించేందుకు అవసరమైన అనుమతులు పొందినట్లులి యాజమాన్యం స్పష్టం చేసింది. అదేవిధంగా బావిజపేట, వేదురుపాక, అచ్యుతాపురం గ్రామాలకు చెందిన ప్రజలు ప్రజా విచారణలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ గ్రామాల ప్రజల్లో కొందరు సంస్థ విస్తరణకు మద్దతు తెలపగా, మరికొందరు పర్యావరణ పరిరక్షణ అంశాలపై సూచనలు, అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మొత్తంగా ఈ గ్రామాల ప్రజల నుంచి సంస్థ పట్ల మిశ్రమ స్పందన వ్యక్తమైంది. ప్రజా విచారణలో అధికారులు ప్రజల అభిప్రాయాలు, సూచనలు, అభ్యంతరాలను నమోదు చేసి, సంబంధిత నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు.

# ఆక్వా రైతుల పొట్టగొట్టి.. జగన్ గారి పర్యటనపై అచ్చెన్నాయుడు విషం చిమ్మడం సిగ్గుచేటు-

**బివైఎస్ఆర్‌సిపి జిల్లా అధికార ప్రతినిధి .. కాశి రామకృష్ణ**



ఐ. పోలవరం జులై 14( జియస్ బి వార్త) రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేసి, రైతుల పొట్టగొడుతున్న కూటమి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే మంత్రి అచ్చెన్నాయుడు.. జగన్ గారి భీమవరం పర్యటనపై విషం చిమ్ముతున్నారు.. . ఆక్వా రైతులకు మద్దతుగా నిలిచేందుకు జగన్ గారు వెళ్తుంటే, దానిని 'రాజకీయ డ్రామా' అని అచ్చెన్నాయుడు మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి హయాంలో ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ. 1.50 కే అందించి అండగా నిలబడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ సబ్సిడీని ఎందుకు అటకెక్కించారు? రైతులకు కరెంట్ బిల్లుల భారం ఎందుకు మోపారు? ధరలు ఎందుకు పతనమయ్యాయి?: ఆక్వా ఫీడ్, మందుల ధరలు అడ్డగోలుగా పెరిగిపోతుంటే.. చెరువుల్లోనే టన్నుల కొద్దీ రొయ్యలు, చేపలు కుళ్ళిపోతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది? వ్యాపారులు సిండికేట్‌గా మారి దోచుకుంటున్నా ఎందుకు చోద్యం చూస్తున్నారు? ఎన్నికల హామీలు ఏమయ్యాయి?: ఎన్నికల ముందు ఆక్వా రంగానికి స్వర్ణయుగం తెస్తామని గప్పాలు కొట్టి, అధికారంలోకి వచ్చాక రైతులకు మొండిచేయి చూపించింది నిజం కాదా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు భీమవరం వెళ్లి ఆక్వా రైతుల కష్టాలను ప్రత్యక్షంగా చూసి, వారి తరఫున పోరాటం చేస్తారని ప్రకటించగానే కూటమి ప్రభుత్వ గుండెల్లో వణుకు మొదలైంది. తాము చేసిన తప్పులు, వైఫల్యాలు ఎక్కడ బయటపడతాయోననే భయంతోనే అచ్చెన్నాయుడు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడం చేతకాని ఈ ప్రభుత్వం, ప్రతిపక్షం ప్రశ్నిస్తే బురదజల్లడమే పనిగా పెట్టుకుంది. అచ్చెన్నాయుడు గారూ.. సోషల్ మీడియాపై పడి ఏడవడం కాదు, దమ్ముంటే క్షేత్రస్థాయికి వచ్చి ఆక్వా రైతుల సమస్యలు తీర్చండి. లేనిపక్షంలో ఆక్వా రైతులు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ తెలిపారు

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని పంతం సందీప్ ఆధ్వర్యంలో పాదగయకు భారీ పాదయాత్ర






కాకినాడ రూరల్ జూలై 14 జి ఎస్ బి వార్త : జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ ముంబైలో భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో, ఆయన పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సర్పవరం జంక్షన్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.?ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో ఆయన తనయుడు పంతం సందీప్ నేతృత్వంలో కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, డివిజన్ల జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు కలిసి భారీ పాదయాత్ర చేపట్టారు. సర్పవరం జంక్షన్ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి పిఠాపురంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాదగయ వరకు ఈ పాదయాత్ర సాగింది. పాదగయ చేరుకున్న అనంతరం స్వామివారిని దర్శించుకుని, పవన్ కళ్యాణ్ గారి ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంతం సందీప్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు త్వరగా, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ జనసైనికులు, వీరమహిళలతో కలిసి ఈ పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో జనసేన వీర మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్కోచ్ సిల్వర్ అవార్డు వెనుక శాస్త్రవేత్తల కృషి భేష్

**ఎన్ఐహెచ్ శాస్త్రవేత్తలను సన్మానించిన కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ సత్యనారాయణ**




కాకినాడ సిటీ జూలై 14 జి ఎస్ బి వార్త : పట్టణ వరద నిర్వహణలో శాస్త్రీయ విధానాలను విజయవంతంగా అమలు చేసి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రతిష్ఠాత్మక స్కోచ్ సిల్వర్ అవార్డు లభించేందుకు విశేష కృషి చేసిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ శాస్త్రవేత్తలను కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఘనంగా సన్మానించింది. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ శాస్త్రవేత్తలకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ఐహెచ్ డైరెక్టర్ డా. ఆర్. సత్యజీ రావు,డీఆర్‌సీ-ఎన్ఐహెచ్ కాకినాడ హెడ్, సైంటిస్ట్ 'జి' డా. వి.ఎస్. జయకాంతన్, సైంటిస్ట్ 'ఎఫ్' డా. ఆర్. వెంకట రమణ, సైంటిస్ట్ 'సి' డా. వై. శివ ప్రసాద్లను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "అర్బన్ స్టార్మ్ వాటర్ ఫ్లడ్ మేనేజ్‌మెంట్ మోడల్" కు గాను మున్సిపల్ పరిపాలన విభాగంలో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు స్కోచ్ సిల్వర్ అవార్డు లభించడం నగరానికి గర్వకారణమని అన్నారు. పట్టణ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను అందించే వినూత్న ప్రాజెక్టులను గుర్తించి స్కోచ్ సంస్థ జాతీయ స్థాయిలో అవార్డులు అందజేస్తుందని తెలిపారు. కాకినాడలో పట్టణ వరదల నివారణ, వర్షపు నీటి పారుదల వ్యవస్థ మెరుగుదల, డేటా ఆధారిత ప్రణాళికలు, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాల అమలులో ఎన్ఐహెచ్ శాస్త్రవేత్తలు అందించిన సాంకేతిక మార్గదర్శకత్వం ఎంతో కీలకమైందని కమిషనర్ కొనియాడారు. వారి పరిశోధనలు, నైపుణ్యం, నిరంతర సహకారం వల్లే కాకినాడ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందగలిగిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా నగరాన్ని వరదల నుంచి మరింత సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ఇదే సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. ఆర్. సత్యజీ రావు,కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు జాతీయ స్థాయి గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో నీటి ముంపు సమస్యపై ఎన్ఐహెచ్ నిర్వహించిన శాస్త్రీయ పరిశోధనలు, కార్పొరేషన్ డేటా ఆధారంగా తీసుకున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని వినూత్న ప్రాజెక్టులు చేపట్టి కాకినాడ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎన్ఐహెచ్ తరఫున పూర్తి సాంకేతిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కాకినాడను పరిశోధనలకు కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు దేశంలోనే ఉత్తమ స్మార్ట్ సిటీలలో ఒకటిగా నిలబెట్టేందుకు అవసరమైన సాంకేతిక సూచనలు, పరిశోధనా సహకారం నిరంతరం అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా శాస్త్రీయ పరిశోధనలను అమలు చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, పట్టణ వరదల నివారణకు అవసరమైన అన్ని విధాల సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కే.టి. సుధాకర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. వెంకట్రావు, చీఫ్ డేటా ఆఫీసర్ చక్రవర్తి, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ కుబేర సుదర్శన హోమం

**రాజమహేంద్రవరం, జులై 14** : పంచ పర్వములలో మహా పర్వమైనటువంటి అమావాస్య రోజున శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం ప్రాంగణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద సోమవారం జేష్ఠ మాస అమావాస్య సందర్భంగా అత్యంత విశేషమైన ప్రయుక్త శ్రీ లక్ష్మీ కుబేర సుదర్శన హోమం జరిగింది. భారతదేశంలోని మొట్టమొదటిసారిగా వాహనంతో కూడుకున్న మహాలక్ష్మి హోమం జరగడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి హోమంలో పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ బోడెం నాగ సత్య రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో పండిత పురోహితుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. దర్శ (అమావాస్య) రోజున చేసే శ్రీ లక్ష్మీ కుబేర సుదర్శన హోమం చాలా పవిత్రమైనదని, ఈ హోమం వలన సంపద, ఆర్థిక స్థిరత్వం, ఇతర సమస్యల పరిష్కారం కోసం చేసే ఒక శక్తివంతమైన పూజా విధానమని,దీని ద్వారా లక్ష్మీదేవి, కుబేరుడు, సుదర్శన చక్రం (విష్ణుమూర్తి) యొక్క అనుగ్రహం కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మదాసు ప్రభాకర్, మంజు దంపతులు,మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ ,ఉమా మార్కండేయ లలితా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# బేటీ బచావో బేటీ పడవో అవగాహన



కాకినాడ,రూరల్ (జిఎస్ బి వార్త ) : కాకినాడ రూరల్ నేమం లో కాకినాడ జిల్లా బేటీ బచావో బేటీ పడవో కార్యక్రమంలో బాగంగా పిల్లలు, గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం మహిళా అబివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ప్రాజెక్టు డైరెక్టర్ . సి. హెచ్ లక్ష్మీ ఆదేశాల మేరకు సి.డి.పి.ఓ వై. లక్ష్మీ అధ్యక్షతన కాకినాడ (రూరల్), నేమం గ్రామం, కమ్యూనిటి హాల్ నందు బి.బి.బి.పి నెలవారీ కార్యక్రమం బాగంగా పిల్లల చట్టాలు, సైబర్ నేరాలు, మహిళా చట్టాలపై ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి. హెచ్ వెంకటరావు, ఐ.సి.డి.యస్ సూపర్వైజర్ డి. మణి , అంగన్ వాడి టిచర్స్, సఖి వన్ స్టాప్ సెంటర్ కౌన్సెలర్ ఎమ్. జెమిమా మరియు గ్రామ కూటమి పెద్దలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, బాల్య వివాహాలు, బాలలపై హింస, మహిళా వేదింపులు వంటి సమస్యలు కనిపించిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, ఎమర్జెన్సీ నెంబర్ 112, ఈ టోల్ ఫ్రీ నంబర్స్ 24 గంటలు అందుబాటులో ఉంటాయి అని, సమస్యను పరిష్కరించుకొనుటకు గ్రామ ప్రజలు అందరు కృషి చేయాలి అని తెలిపారు.

# డెంగీ, చికెన్ గున్యాపై అవగాహన కార్యక్రమం



ఐ. పోలవరం జులై 14 ( జియస్ బి వార్త) : ఐ పోలవరం మండలం పరిధిలో ఉన్న జి. వేమవరం పి హెచ్ సి పరిధిలో పాతఇంజరం సబ్ సెంటర్ నుండి మంగళవారం జాతీయ డెంగ్యూ మాసోత్సవం భాగంగా వివిధ విధుల్లో డెంగ్యూ ర్యాలీ ప్రారంభించారు.జి. వేమవరం వైద్య అధికారి ఇందిరా శ్రీ మాట్లాడుతూ మీ ఇంటి చుట్టు ప్రక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, డెంగ్యూ,మలేరియా,చికెన్ గునియా,మెదడువాపు తదితర వ్యాధులు దోమకాటు వల్ల వ్యాప్తి చెందుతాయని,కావున కాచి చల్లార్చిన మంచినీరు త్రాగాలని అన్నారు.పరిసరాలు పరిశుభంగా ఉంచుకుంటే దోమలు కుట్టవని తెలిపారు. దోమలు పుట్టరాదు,దోమలు కుట్టరాదు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు.ప్రభత్వాసు పత్రిలో రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి.యమునా, హెల్త్ అసిస్టెంట్స్ కాశి వెంకటరమణ ఏఎన్ఎం పినిపే వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్త పాము మని గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి నష్టాలపై విద్యార్థులకు అవగాహన



సామర్లకోట, జూలై 14, జి ఎస్ బి వార్త : సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాల వలన యువత తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని పెద్దాపురం ఎస్ఐ పాపారావు అన్నారు. మంగళవారం భాష్యం పాఠశాలలో ప్రిన్సిపల్ సూర్య ఆధ్వర్యంలో సోషల్ ఎవర్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వలన జరిగే అనార్థాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పాపారావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మీరు కన్నా కలలు సాకారం చేసుకునే దిశగా తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, సమాజానికి పేరు తెచ్చే విధంగా చదువు పై దృష్టి సారించాలని, చెడు వ్యసనాలకు ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిస కావడం వలన విలువైన భవిష్యత్తు నాశనం అవుతుందని పేర్కొన్నారు. అదే విధంగా మైనర్లు ద్విచక్ర వాహనం నడపడం ప్రమాదమని, అటువంటి వారి కుటుంబ సభ్యులపై చట్టపరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఫోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ ఆడపిల్లలను గౌరవించాలని, ఈవ్ టీజింగ్ వంటి చర్యలకు పాల్పడితే కఠిన పరిణామాలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వెంకన్న నిత్య అన్నప్రసాద వితరణకు విరాళం

ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) జూలై 14 అమలాపురం వాస్తవ్యులు సిరిగినీడి వెంకన్న నాయుడు శ్రీమతి ఈశ్వరమ్మ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు ? 101116/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.

వార్త

15-07-2026



# సినీ కబుర్లు

## సగం షూట్ అయినా ఇంకా అనౌన్స్ చేయరేం నాగ్ సర్?




గత సంవత్సరం 'కుబేరా', 'కూలీ' సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నాగార్జున ఈ ఏడాది తన సినిమాను విడుదల చేసేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎందుకంటే ఇప్పటి వరకు నాగార్జున కొత్త సినిమా అధికారికంగా ప్రకటన రాలేదు. హీరోగా నాగార్జున చేయబోతున్న 100వ సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. కానీ సైలెంట్‌గా వందవ సినిమా పనులు చేస్తున్నారు. ఇప్పటికే రా. కార్తీక్ దర్శకత్వంలో నాగార్జున 100వ సినిమా షూటింగ్ ప్రారంభం అయింది. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం లో ప్రొఫైల్ మెయింటెన్ చేస్తూ దర్శకుడు కార్తీక్ ఈ సినిమాను రూపొందిస్తున్నాడు. నాగార్జున సైతం సినిమాను ప్రకటించడం పై దృష్టి పెట్టకుండా షూటింగ్ పై దృష్టి పెట్టాడని తెలుస్తోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం దాదాపుగా షూటింగ్ సగం పూర్తి చేశారట. సాధారణంగా షూటింగ్ ప్రారంభంకు కొన్ని నెలల ముందే సినిమాను అనౌన్స్ చేసి పబ్లిసిటీ చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ నాగ్ వందవ సినిమాకు మాత్రం షూటింగ్ సగం పూర్తి అయినా ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటన రాలేదు. కనీసం ఫ్యాన్స్ కి సైతం ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. నాగార్జున వందవ సినిమా షూటింగ్ ప్రారంభం అయిందనే విషయం తెలుసు, అంతకు మించి సినిమా గురించి చిన్న అప్‌డేట్ కూడా రాకపోవడంతో అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండు నెలల పాటు నాగార్జున 'లెనిన్' సినిమాపై దృష్టి పెట్టాడు. అఖిల్ హీరోగా నటించిన సినిమా కావడంతో పాటు నిర్మాణంలోనూ భాగస్వామిగా ఉన్న కారణంగా నాగార్జున లెనిన్ కోసం చాలా సమయం కేటాయించాడట. అందుకే తన వందవ సినిమా షూటింగ్ కు తాత్కాలికంగా బ్రేకులు వేశాడనే వార్తలు వస్తున్నాయి. నాగ్ 100 సినిమాపై క్లారిటీ... వచ్చే నెలలో నాగార్జున పుట్టిన రోజు ఉంది. కనుక ఆ సమయంలో అయినా సినిమాను అధికారికంగా ప్రకటిస్తారా అని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఫ్యాన్స్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులు నాగ్ 100 సినిమా కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో రాబోతున్న సినిమా కావడంతో కాస్త ఒత్తిడి అనేది ఉంటుంది. ఆ ఒత్తిడి మీద పడకూడదు అనే ఉద్దేశంతో ఇప్పటి వరకు సినిమాను ప్రకటించలేదని, అలాగే దర్శకుడికి ఎలాంటి ఒత్తిడి లేకుండా నాగార్జున ప్లాన్ చేశాడని టాక్ వినిపిస్తుంది. ఒకసారి సినిమాను అధికారికంగా ప్రకటిస్తే అప్‌డేట్స్ అని, రిలీజ్ డేట్ అని, పాటలు అంటూ ఫ్యాన్స్ ఒత్తిడి చేస్తూ ఉంటారు. అందుకే సైలెంట్‌గా సినిమాను పూర్తి చేసి, ఆ తర్వాత మెల్ల మెల్లగా ప్రమోషన్ ను చేసుకుంటూ వెళ్తే బాగుంటుంది అనేది మేకర్స్ ప్లాన్‌గా తెలుస్తోంది. ఈ కొత్త తరహా ప్లాన్ ఎంత వరకు వర్కౌట్ అవుతుంది అనేది చూడాలి అఖిల్ లెనిన్ సినిమా తర్వాత నాగ్ 100... ఈ ఏడాదిలో నాగార్జున తన సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తాడా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కినేని ఫ్యామిలీ సన్నిహితులు అనధికారికంగా స్పందిస్తూ ఈ ఏడాది చివరి వరకు కచ్చితంగా నాగార్జున 100వ సినిమా విడుదల కాబోతుందని అంటున్నారు. షూటింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగుతోంది. లెనిన్ సినిమా విడుదల అయ్యి మంచి స్పందన వచ్చింది కనుక నాగార్జున రెట్టించిన ఉత్సాహంతో సినిమా షూటింగ్‌లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. వచ్చే నెలలో సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ ఉంటుంది కనుక మరింత స్పీడ్‌గా వర్క్ చేస్తారని తెలుస్తోంది. నాగార్జున ఈ సినిమాను తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్నాడు. పైగా ఈ సినిమాలో నాగార్జున మూడు విభిన్నమైన ఏజ్ వేరియేషన్స్‌తో కనిపించబోతున్నాడట. అందుకోసం హాలీవుడ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారని కూడా సమాచారం అందుతోంది. బర్త్‌డే కి సైతం నాగ్ 100వ అప్‌డేట్ రాకుంటే ఫ్యాన్స్ ఖచ్చితంగా అసహనం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టే అవకాశాలు ఉన్నాయి. కనుక రా కార్తీక్ అనౌన్స్‌మెంట్‌కి రెడీ చేసుకోవాల్సిన అవసరం ఉంది.

## కమలం వోలే దేవకన్యను తలపిస్తున్న భాగ్యశ్రీ!



తెరపై అందంగా, హుందాగా కనిపించే ఎంతోమంది సెలబ్రిటీలు అప్పుడప్పుడు ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసే ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటూ ఉంటాయి. దివి నుంచి భువికి దిగి వచ్చారా అనే అనుమానాలు కలిగిస్తూ ఉంటారు. ముఖ్యంగా వీరి రూప లావణ్యం వెనుక ఎంతో మంది శ్రమ ఉన్నప్పటికీ.. తెరపై కనిపించే ఈ ముద్దుగుమ్మలు ఎప్పటికప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఉంటారు. అలా అందాల సోయగాలతో దేవకన్యలను తలపిస్తూ భూలోక వాసులను ఆకట్టుకుంటున్న సెలబ్రిటీలు చాలామంది ఉన్నారు. అలాంటి వారిలో భాగ్యశ్రీ బోర్సే కూడా ఒకరు. అందం , అభినయానికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఈ ముద్దుగుమ్మ ఇటీవల తన అద్భుతమైన నటనను కనబరిచి అందరిచేత ప్రశంసలు అందుకుంది. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో అక్కినేని అఖిల్ హీరోగా నటించిన సినిమాలో భారతి పాత్ర పోషించి క్లైమాక్స్ లో అందరి చేత కంటతడి పెట్టించింది. తన అద్భుతమైన నటన పెర్ఫార్మన్స్ తో అభిమానులను దక్కించుకుంది భాగ్యశ్రీ. ఒకవైపు ఆకట్టుకుంటూనే మరొకవైపు ఎమోషన్ పండిస్తూ అభిమానుల హృదయాలను దోచుకుంది. అలాంటి ఈమె తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఫోటోలు నెటిజన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. పర్పుల్ కలర్ చీర కట్టుకొని దీనికి కాంబినేషన్లో షోల్డర్ లెస్ బ్లౌజ్ ధరించింది. సింపుల్ జువెలరీ తో.. చేతిలో తామర పువ్వు పట్టుకొని కమలం లాగా వికసిస్తూ అందరి హృదయాలను దోచుకుంది. ముఖ్యంగా ఈ పర్పుల్ కలర్ ఆమె మేని ఛాయను మరింత రెట్టింపు చేసింది. రష్మితతాత డిజైన్ చేసిన ఈ అవుట్ ఫిట్ మేకోవర్ చూపరులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. కమలం వోలే దివి నుంచి భువికి దిగివచ్చిందా ఈ సుందరి అనే రేంజ్ లో ఫాలోవర్స్ కవిత్వాలు విసురుతున్నారు. ఇక మరి కొంతమంది దైవత్వం ఉట్టిపడేలా చాలా అందంగా ఆకట్టుకుంటుంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే భాగ్యశ్రీ షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఔట్ఫిట్ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ ఫోటోలలో వయ్యారి కమలం పువ్వును తన మోము వద్ద ఉంచి.. ఆ కమలానికే అసూయ పుట్టేలా తన అందంతో మెస్మరైజ్ చేసింది. భాగ్యశ్రీ షేర్ చేసిన ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. యారియాన్ 2 చిత్రంతో నటిగా వెండితెరకు పరిచయమైన ఈమె.. మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఇక చివరిగా రామ్ పోతినేని సరసన ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాతో ప్రేక్షకులను అలరించిన ఈమె.. ఈ సినిమాతో సక్సెస్ అందుకోలేక పోయినా తాజాగా వచ్చిన అఖిల్ లెనిన్ సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు సక్సెస్ ఇచ్చిన ఆనందంతో జోరు మీదున్న ఈమె మరిన్ని అవకాశాలు అందుకోవాలని ఆశిద్దాం..

## 'పెద్ది'తో శృతికి కలిసి వచ్చింది ఏంత?




రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబోలో వచ్చిన 'పెద్ది' సినిమాలో ప్రత్యేక పాటలో కనిపించిన శృతి హాసన్ అందరి దృష్టిని ఆకర్షించింది. శృతి హాసన్ ఐటెం సాంగ్స్ చేయడం కొత్తేం కాదు, కానీ ఈసారి అంతకు మించి అన్నట్లుగా పెద్ది కోసం శృతి హాసన్ ఐటెం సాంగ్ చేసింది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేశారు. ఇండస్ట్రీ వర్గాల్లోనూ పెద్దిలోని శృతి హాసన్ ఐటెం సాంగ్ గురించి చర్చ జరిగిందనే విషయం తెల్సిందే. లిరిక్స్ విషయంలో వివాదం తలెత్తడం, ఆ తర్వాత దర్శకుడు బుచ్చిబాబు స్పందించడం ఇలా చాలానే శృతి హాసన్ ఐటెం సాంగ్ గురించి జరిగిన విషయం తెల్సిందే. దాంతో పెద్ది సినిమాలోని ఐటెం సాంగ్ అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగానే శృతి హాసన్ అందంతో ఆకట్టుకుంటుంది. అలాంటిది ఐటెం సాంగ్‌లో అంటే ఏ స్థాయిలో స్కిన్ షో చేస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పెద్ది ఐటెం సాంగ్‌లో అదే జరిగింది. శృతి హాసన్ హీరోయిన్‌గా... శృతి హాసన్ కెరీర్ పరంగా కాస్త ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నట్లు అనిపిస్తుంది. హీరోయిన్‌గా వరుస సినిమాలు చేసే అవకాశాలు దక్కడం లేదు. పైగా చేసిన ఒకటి రెండు సినిమాలు సైతం పెద్దగా ప్రాధాన్యత లేని పాత్రలు కావడంతో శృతి హాసన్ కి ఆఫర్లు తగ్గుతూ వస్తున్నాయి. శృతి హాసన్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయింది. దాంతో మెల్ల మెల్లగా ఈమెను ఇండస్ట్రీకి దూరం పెట్టేస్తున్నారు అనే టాక్ సైతం వినిపిస్తోంది. యంగ్ స్టార్ హీరోలు శృతి హాసన్ తో వర్క్ చేయడానికి పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదు అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. అయితే సీనియర్ హీరోల సరసన మరీ చిన్న పిల్ల అన్నట్లు ఉంటుంది అని కొందరు ఈమెను ఎంపిక చేయడం లేదు. ప్రస్తుతం తమిళ్‌లో ఒక సినిమా, తెలుగులో ఒక సినిమాను చేస్తున్నట్లుగా ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. అయితే తెలుగులో ఈమె చేసే సినిమా లీడ్ రోల్ కాదని సమాచారం అందుతోంది రామ్ చరణ్ పెద్ది సినిమాలో ఐటెం సాంగ్.. పెద్ది సినిమా విడుదల తర్వాత ఐటెం సాంగ్ గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. దాంతో ముందు ముందు శృతి హాసన్‌కి మరిన్ని ఐటెం సాంగ్ ఆఫర్లు వస్తాయేమో కానీ, హీరోయిన్‌గా మాత్రం ఛాన్స్ రాకపోవచ్చు అనే అభిప్రాయంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. టాలీవుడ్‌లో శృతి హాసన్ ముందు ముందు చేస్తే లేడీ ఓరియంటెడ్ మూవీ చేయాల్సిందే. లేదంటే ఐటెం సాంగ్స్ చేయాల్సిందే అంటూ కొందరు అంటున్నారు. హీరోలకు జోడీగా కమర్షియల్ హీరోయిన్ పాత్రలకు శృతి హాసన్ ను ఎంత వరకు పరిగణలోకి తీసుకుంటారు అంటే అనుమానమే అన్నట్టుగా చాలా మంది సమాధానం చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో శృతి హాసన్ చెన్నైకి షిఫ్ట్ అయిన విషయం తెల్సిందే. దాంతో పూర్తిగా తమిళ సినిమాలపై ఈమె దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయి అంటూ కొందరు మాట్లాడుతున్నారు. బాలీవుడ్ సినిమాల్లో శృతి హాసన్.. బాలీవుడ్‌లో ఈమె సినిమా వచ్చి చాలా కాలం అయింది. అక్కడ ఎంత ప్రయత్నించినా హీరోయిన్‌గా మాత్రం ఆఫర్ దక్కించుకోలేక పోయిందట. దాదాపు రెండేళ్లు అక్కడ తెలిసిన వారి ద్వారా ప్రయత్నించిందని, అయినా కూడా ఫలితం లేకపోవడంతో చెన్నైకి షిఫ్ట్ అయ్యిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే శృతి హాసన్ కెరీర్ ఆరంభం నుంచి కూడా ఆఫర్ల కోసం ఎదురు చూడకుండా వచ్చిన ఆఫర్ ను చేసుకుంటూ వచ్చింది. ఇలాంటి పాత్రలే చేస్తాను, ఇలాంటి సినిమా మాత్రమే చేస్తాను అని కండీషన్ పెట్టలేదు. అందుకే ముందు ముందు శృతి హాసన్ తప్పకుండా ఏదో తరహా సినిమాలు, పాత్రలను దక్కించుకుంటుందని కొందరు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పెద్ది విడుదలైన తర్వాత శృతికి పెద్దగా కలిసి వచ్చిందేమి లేదని, అయితే ఐటెం సాంగ్ అనగానే శృతి పేరు ముందు వినిపించే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని కొందరు అంటున్నారు.



రూహీ సింగ్ అద్భుతమైన పోర్షే ఫ్యాషన్ లుక్



సీషెల్స్‌లో శ్రేయా ధన్వంతరి 'సన్-కిస్డ్' బీచ్ లుక్... ఇది నిజంగా ఒక అద్భుతమైన వెకేషన్ అనుభూతినిచ్చేలా ఉంది.



'కోస్టల్ చిక్' శైలికి కొత్త నిర్వచనం ఇచ్చిన నేహా శెట్టి

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Kanimozhi Seeks Action Against TVK Functionary, Questions Vijay's Silence



Chennai : Dravida Munnetra Kazhagam (DMK) MP Kanimozhi on Tuesday questioned the alleged delay in police action over a complaint against a Tamilaga Vettri Kazhagam (TVK) functionary accused of sexually harassing and attempting to kidnap a young woman in Tamil Nadu's Karur district, and urged TVK chief and Tamil Nadu Chief Minister Vijay to take immediate action. In a post on X, Kanimozhi questioned why no action had been taken despite a police complaint being filed against the Krishnarayapuram TVK Union Secretary.

"Why has no appropriate action been taken despite a police complaint being filed against the Krishnarayapuram TVK Union Secretary, who sexually harassed and attempted to kidnap a young woman near Kulithalai?" she wrote. She further targeted Tamil Nadu Chief Minister Vijay and said that the chief minister should not only take immediate action against the accused but also school his party members on self-discipline.

"Chief Minister Mr. @TVKVijayHQ, who holds the police portfolio, should not only take immediate action against the accused party member but also, first and foremost, school his party members on self-discipline," she added. Kanimozhi's remarks came amid allegations that a TVK Union Secretary from Krishnarayapuram sexually harassed a young woman and attempted to kidnap her near Kulithalai. The DMK MP questioned the lack of action despite a police complaint having been filed and demanded immediate action against the accused.

## Zeenat Aman urges Union Govt to Open dialogue with Fasting Wangchuk



New Delhi: Veteran actor Zeenat Aman on Tuesday appealed to the central government to open a dialogue with education reformer and climate activist Sonam Wangchuk, who has been on hunger strike since June 28, saying India should not "sit back and watch one of its greatest minds be sacrificed". In a post on Instagram, the veteran star said the government must have "peaceful" talks with Wangchuk as it concerns the "future of all India".

"We must not become a society that sits back and watches one of its greatest minds be sacrificed. India has a long history of peaceful protest; those who wield power are obliged to meet such protest with peaceful dialogue," Aman wrote. "With respect to Mr. Wangchuk's wishes, I implore the Indian government to open dialogue on this matter that concerns the future of all India," she added.

Wangchuk has been on an indefinite hunger strike at Delhi's Jantar Mantar after joining the Cockroach Janata Party's (CJP) protest demanding education minister Dharmendra Pradhan's resignation over alleged irregularities in the NEET examination on June 28. According to the organisers, Wangchuk has lost 8.2 kilograms since he began fasting. His latest medical parameters showed a blood pressure of 107/70 mmHg and a blood glucose level of 67 mg/dL.

"I read in a news article that Mr. Wangchuk, '…has started losing muscle mass and is in immense pain.' And that, when asked to end his fast, he replied 'Don't ask me to end my fast. Ask the government why they won't even have a dialogue'," she wrote. Aman then noted Wangchuk's achievements as the founder of the Students' Educational and Cultural Movement of Ladakh (SECMOL), inventor of the "ice stupa", an advocate of educational reform in Ladakh and an environmental activist whose work has earned global recognition. The 74-year-old also said that Wangchuk inspired the character of Phunsukh Wangdu, portrayed by Aamir Khan in the 2009 blockbuster "3 Idiots". "By all accounts Mr. Wangdu is a brilliant and conscientious man, one that has been recognised globally for his social impact with umpteen prestigious awards," she said.

## Missile Hits Tanker Off Oman Amid Strait of Hormuz Escalation

A tanker was struck by a missile off the coast of Oman, the UK Maritime Trade Operations agency said on Tuesday, as Iran and the United States exchanged fire over control of the Strait of Hormuz. "UKMTO has received a report of an incident 13NM southeast of Limah, Oman. A tanker has reported being hit by a missile while transiting outbound on the southern route. Authorities are investigating," the British organisation said in a statement.



## Darline Graham Nordone to Fill Lindsey Graham's Senate Seat




COLUMBIA: Lindsey Graham's sister, Darline Graham Nordone, has been named as her late brother's temporary replacement in the U.S. Senate after his unexpected death over the weekend. South Carolina Gov. Henry McMaster announced at a news conference at the Statehouse on Monday that Nordone would serve the remaining months on Graham's current term, which expires in January. Senate Majority Leader John Thune said afterward that she will be sworn in Tuesday afternoon.

Nordone will be the first woman to represent the state in the Senate. "It is such an honor," she said, as dozens of Graham staffers and campaign advisers stood behind her, some with eyes glassy from welling tears. "Lindsey has always been there for me. And now, I will be there for him." Graham died on Saturday night at age 71. He never married or had a family of his own, but Nordone was often by her brother's side for the political touch points of his career, speaking at events and appearing in some of his campaign ads.

After their parents died at a young age, Graham was left to raise his sister, for whom he later became legal guardian. They were very close, and she was there as he filed reelection paperwork earlier this year, along with her children and grandchildren. "To Lindsey, I miss you more than I can even put into words," Nordone said, emotion rising in her voice. "But I'm going to do this. I got it."

Introducing Nordone, McMaster said the two had spoken in "in the wee hours of Sunday morning" after Graham's death, and he asked her to serve. "I had wondered what you would say, and I was humbled by your quickness to see the duty that you had to serve," McMaster said. He added that President Donald Trump "thought it was a great idea" when he later told him of his pick. Trump announced his support for Nardone to fill the seat earlier Monday.

Nordone has worked as an optician and at various state agencies, including the South Carolina Commission for the Blind and the Department of Employment and Workforce. She lives in Lexington, is a graduate of the College of Charleston and has a master's degree in rehabilitation counseling. How will a special primary work? A special election will be held next month to pick a new Republican nominee in the general election for Graham's seat. He had been seeking a fifth term this year. The rare open Senate seat has ignited a scramble among South Carolina's most ambitious conservatives, who have been eager to climb the political ladder. Republicans just finished a sprawling and bruising contest to figure out their nominee for succeeding McMaster, who is wrapping up his second term. State Attorney General Alan Wilson won the nomination , overcoming a field that included Lt. Gov. Pamela Evette, Rep. Nancy Mace and Ralph Norman — all of whom are now eyeing Graham's seat following his death over the weekend. According to South Carolina law, a one-week filing period for a special primary election begins on the second Tuesday after the candidate's death, or July 21. The special primary election would be held on the second Tuesday after that filing period closes, or Aug. 11. Any necessary runoff would follow two weeks after that, or Aug. 25. From that point, the new nominee would have just over two months to campaign for the general election on Nov. 3. All of this is problematic according to federal law, which requires military and overseas ballots to go out 45 days before any federal election. For the special election primary, that would have been June 27. Federal Election Commission officials didn't immediately return a message seeking clarity about the process. Who could replace Graham? Graham died on Saturday night, and a preliminary medical examiner report said he suffered a tear in his aorta, known as an aortic dissection. In the hours after Graham's death was announced, South Carolina's Republican circles were already swirling with rumors about possible replacements. Evette, who has served nearly eight years alongside McMaster and received his endorsement in the governor's race, is one possibility. She lost the June 23 runoff to Wilson. Mace and Norman could run in the special primary as well. Neither of them are running for reelection to their House seats. But another Republican from the state, Rep. Russell Fry, could be a possibility. The two-term lawmaker represents the growing area around Myrtle Beach, and he's been a top Trump ally. Businessman Mark Lynch, whom Graham defeated in the primary, may jump into the race. So could Mark Sanford, the state's former governor who served two separate stints in the House. Treasury Secretary Scott Bessent, who lived in South Carolina before joining the Trump administration, has fielded calls about potentially replacing Graham but doesn't have interest in the role and enjoys working for the president, according to a person who insisted on anonymity to describe private conversations. How does Graham's death affect the general election? No Democrat has won a Senate seat in South Carolina in decades, and Republicans in recent history typically take statewide seats by double digits. When Graham last ran in 2020, he defeated his Democratic opponent, Jaime Harrison, by a 10 percentage point margin . So while history suggests that Graham was en route to a fifth term, Republicans are carefully surveying the landscape. Charleston pediatrician Annie Andrews won the Democratic nomination last month and has raised more than $8 million in the race, and she had just under $3 million cash on hand at the end of May, according to federal filings. Graham had taken in $6 million, with just over $4 million on hand. In a statement Sunday, Andrews called on South Carolinians to join her "in setting partisanship aside and offering gratitude" to Graham for his service. Harrison, noting that he and Graham "had our share of political disagreements," wrote on social media that he "always appreciated that even in our fiercest political battles, we could still share a conversation, a laugh, and a mutual respect for South Carolina and the institutions we were both privileged to serve."

# కాకినాడలో రూ. 5 కోట్లతో అత్యాధునిక పురావస్తు శాఖ మ్యూజియం భవన నిర్మాణం

**ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**




కాకినాడ సిటీ జూలై 14 జి ఎస్ బి వార్త :కాకినాడ నగరంలో సుమారు రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో అన్ని రకాల వసతులతో కూడిన నూతన పురావస్తు శాఖ మ్యూజియం కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నట్లు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలిపారు. మంగళవారం ఆయన పురావస్తు శాఖ కార్యాలయ భవనాన్ని సందర్శించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత మ్యూజియం భవనం శిథిలావస్థకు చేరడంతో, నూతన భవన నిర్మాణం అవసరాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. సీఎం సానుకూలంగా స్పందించి రూ. 5 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు. పురావస్తు శాఖకు చెందిన అత్యంత విలువైన చారిత్రక పత్రాలు, విగ్రహాలు, ఇతర పురాతన వస్తువులను అత్యంత భద్రంగా ఉంచేందుకు వీలుగా ఈ నూతన భవనాన్ని అత్యాధునిక సాంకేతికతతో నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల కు వైద్య పరీక్షలు



గోకవరం జూలై 14జి స్ బి వార్త : గోకవరం మండలం లోని పలు ప్రభుత్వ హాస్టల్స్ లో వైద్య సిబ్బంది విద్యార్థులు కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం జి. కొత్తపల్లి పి . హెచ్. సి వైద్యాధికారులు డా. తిరన్, డా. నిఖిత పర్యవేక్షణలో నిర్వహించబడినది. దీనిలో భాగంగా ప్రభుత్వ గురుకుల పాఠశాల భూపతి పాలెం ను డా. తిరన్, గోకవరం సంజీవయ్య నగర్ నందుగల సాంఘిక సంక్షేమ హాస్టల్ ను డా. నిఖిత సందర్శించి విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పిల్లలకు హిమోగ్లోబిన్, ఎత్తు, బరువులు, బాడీ మాస్ ఇండెక్స్ లు నమోదు చేసి పలు సూచనలు ఇచ్చారు.అనారోగ్య సమస్యలు వున్నవారికి చికిత్స అందించారు. హాస్టల్స్ నిర్వహణ, త్రాగు నీటి సరఫరా,వంట గది పరిశుభ్రత, దార్ మెట్రి మరియు మెనూ పరిశీలించి వార్డెన్స్ కు పలు సూచనలి చ్చారు.ఈ కార్యక్రమం లో వార్డెన్స్ భూపతి పాలెం నుండి ప్రిన్సిపాల్ జి. అశోక్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఆర్. రాజా, హాస్టల్ నర్స్ గ్రేస్,సాంఘిక సంక్షేమ హాస్టల్ గోకవరం -4 నుండి వార్డెన్ జి.రామకృష్ణ పాల్గొన్నారు. వైద్య సిబ్బంది దినేష్, కుమారస్వామి, వినోలియా,మోనిక, పవన్,ఆచారి,విశ్వనాధం, వరలక్ష్మి, వెంకటలక్ష్మి ఆశాలు పాల్గొన్నారు.


# చోడిశెట్టి నాగ భూషణం మృతి తీరని లోటు



యు కొత్తపల్లి జూలై 14 (జి ఎస్ బి వార్త ) : కొత్తపల్లి గ్రామానికి చెందిన చోడిశెట్టి నాగభూషణం మృతి తీరని లోటు అని పలువురు అభిప్రాయం వెలిబుచ్చారుకొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రజా సేవకునిగా,వివాదరహితునిగా కార్మిక అభ్యుదయ వాదిగా పేరున్న నాగభూషణం మంగళవారం మృతి చెందారు.నాగభూష ణంకు ఒక కుమార్తె,ఇద్దరు కుమారులు ఉ న్నారు కుమారులు చోడిశెట్టి సతీష్ ప్రజాశక్తి రిపోర్టర్ గా చోడిశెట్టి సురేష్ ఆంధ్ర ప్రభ రిపోర్టర్ గా పని చేస్తూ సురేష్ ఉప్పాడ సారీస్ అధినేతగా ఉన్నారు. నాగభూషణం మృతికి పలువురు నాయకులు సంతాపం తెలియచేసారు. నాగభూషణం తో గడిపిన అలనాటి స్మృతులు నెమరు వేసుకున్నారు. రావు బాలగంగాధర రామారావు, జ్యోతల శివగంగా చక్రబ్బాయి,బోరా రమణారెడ్డి, ఆకుల నాగేశ్వరరావు,రావు జగదీష్,మచ్చికంటి సూర్యనారాయణ మూర్తి, కోకా సతీష్ బాబు,తోట శాంతికుమార్, ఆదిమూలం గంగాధర రావు,తో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు నాగభూషణం పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.పిఠాపురం నియోజకవర్గం గౌరవ అధ్యక్షుడు దాకే సింహాచలం తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.

# పవన్ కళ్యాణ్ఆరోగ్యం తో కోలుకోవాలని కాకినాడ సర్పవరం నుండి పిఠాపురం పాద గయకు పాదయాత్ర

కాకినాడ,రూరల్ (జిఎస్ బి వార్త ) : జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముంబైలో భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని కోరుకుంటూ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ సర్పవరం జంక్షన్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల, డివిజన్ల కి చెందిన జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో కలిసి ఆయన తనయుడు పంతం సందీప్ సర్పవరం జంక్షన్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని కోరుతూ పిఠాపురం లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అయిన పాదగయ కు పాదయాత్రగా బయలుదేరి వెళ్ళి పాదయాత్రను పూర్తిచేసి పిఠాపురం పాదగయలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పంతం సందీప్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ జనసైనికులు వీర మహిళలతో ఈ పాదయాత్రను చేపట్టామన్నారు.




# మండలంలో 88.21 ఓటర్లకు డిజిటలైజేషన్ పూర్తి



సామర్లకోట, జూలై 14, జి ఎస్ బి వార్త : వాటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో సామర్లకోట మండలంలో ఇప్పటివరకు 88.21 సాత ఓటర్లకు సంబంధించి డిజిటలైజేషన్ కార్యక్రమం పూర్తి చేసినట్టు తాసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఆయన తెలుపుతూ సర్ సర్వేకు ఎన్నికల కమిషన్ ఎన్యుమరేషన్కు మరో 10 రోజులు పాటు నిర్వహించేందుకు గడువు పొడిగించినట్టు తెలిపారు. సామర్లకోట మండల పరిధిలో మొత్తం 71,261 ఓటర్లు ఉండగా 69 పోలింగ్ కేంద్రాలు, 69 మంది బిఎల్ఓ లు ఉన్నారన్నారు. కాగా జూలై 14 వ తేదీ నాటికి డిజిటలైజేషన్ పూర్తయిన ఓటర్ల సంఖ్య 62,859 కాగా మిగిలిన ఓటర్ల సంఖ్య 8,402 గా ఉన్నట్టు చెప్పారు. మిగిలిన 8,402 మంది ఓటర్లలో మరణించిన వారు 2,908, గ్రామాంతరం వెళ్లిన వారు 2,707, డబల్ ఎంట్రీ గా ఉన్నవారు 1,101, ఆచూకీ తెలియని ఓటర్లు 1,686 మంది ఉన్నట్టు ఆయన తెలిపారు. అయితే ఎన్యుమరేషన్ ప్రక్రియకు ఈనెల 24వ తేదీ వరకు గడువు పెంచినందున ఇంకా నమోదు కాని ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 31న ఓటరు జాబితా ముసాయిదా ప్రకటించనుండగా దానిపై అభ్యంతరాలు, క్లెయిమ్ లను ఆగస్టు 30వ తేదీవరకు చేసుకోవాలన్నారు. తదుపరి ఆగస్టు 31న మరలా ముసాయిదా జాబితా ప్రకటిస్తారన్నారు. తిరిగి దానిపై సెప్టెంబర్ 28 వరకు సవరణ కు సమయం ఉంటుందన్నారు. విచారణ అనంతరం అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర రెడ్డి వివరించారు.

# నేటి నుంచి వారాహి అమ్మవారి గుప్త నవరాత్రి వేడుకలు



పెదపూడి(జి ఎస్ బి వార్త) : పెదపూడి మండలం గొల్లలమామిడాడ మణికంఠ స్వామి ఆలయంలో కొలువైన వారాహి అమ్మవారి గుప్త నవరాత్రి వేడుకలు నేటి నుంచి ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సత్తి భగవాన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకూ అమ్మవారికి ఈ వేడుకలు జరుగుతాయన్నారు. లక్ష్మీ స్వరూపిణి వజ్రవారాహి అమ్మవారికి ఆషాఢ మాసంలో పాడ్యమి నుంచి దశమి వరకూ విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అమ్మవారి మాల ధరించే భక్తులు ఆలయం వద్ద సంప్రదించాలని కోరారు. నవరాత్రుల్లో హేమలత మిత్ర బృందంతో ప్రతి రోజు అమ్మవారి పారాయణ జరుగుతుందన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వ ర్యాన భక్తుల సహకారంతో చం డీ, వారాహి హోమం, మహా కుంభాభిషేకం, పుష్పాభిషేకం, నక్షత్ర హారతులు, సామూహిక కుంకుమార్చన, మహా అన్న దాన కార్యక్రమాలను నిర్వహి స్తామని వివరించారు. కార్యక్ర మంలో ఆలయ కమిటీ అధ్య క్షుడు సత్తి భగవాన్రెడ్డి, కార్య దర్శి మండా రాజారెడ్డి, కోశాధికారి డీఆర్కె రెడ్డి, ప్రతిని దులు ద్వారంపూడి యువరాజా రెడ్డి, సబ్బెళ్ల మోహనరెడ్డి, సిద్ధార్థ సత్తిరెడ్డి, ద్వారంపూడి బాల వెంకట సత్యనా రాయణరెడ్డి పాల్గొన్నారు.

# జూలై 19 నుండి ఏలేరు రిజర్వాయర్ ద్వారా 53,000 ఎకరాలకు సాగునీటి విడుదల.




జిల్లాలో ఎరువుల కొరత లేదు.... జూలై నెలకు సరిపడా యూరియా పూర్తిగా సిద్ధంగా ఉంది. ఇంటింటి ఓటర్ల సర్వే గడువు జూలై 24 వరకు పొడిగింపు, జూలై 31నా డ్రాఫ్ట్ ప్రచురణ - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

కాకినాడ,జూలై 14:(జిఎస్ బి వార్త) : కాకినాడ జిల్లాలో ఖరీఫ్ పంట సాగుకు రైతులు ముమ్మరంగా సిద్ధమవుతున్న తరుణంలో, వారికి అవసరమైన సాగునీటిని అందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు . జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ ని నో ప్రభావం వల్ల వర్షపాతం సాధారణం కంటే 25% తక్కువగా నమోదైనప్పటికీ,గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు సాగునీటి సరఫరాకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.ఏలేరు రిజర్వాయర్లో ప్రస్తుతం ఉన్న 8.68 టీఎంసీల నీటిని గోదావరి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఆగ్మెంట్ చేస్తూ,జూలై 19వ తేదీ నుండి ఏలేరు కింద ఉన్న 53 వేల ఎకరాల ఆయకట్టుకు పూర్తి స్థాయిలోసాగునీటి విడుదల ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.పీబీసీ, పిఠాపురం బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న 20 వేల ఎకరాలకు ఇప్పటికే నీటి సరఫరా మొదలైందని,సామర్లకోట వద్ద ప్రస్తుతం అందుతున్న 300 క్యూసెక్స్ నీటిని మరింత పెంచి,శివారు ప్రాంతాలకు నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ధవళేశ్వరం నుండి ఇప్పటికే 4,900 క్యూసెక్స్ నీటిని డ్రా చేస్తున్నందున, రాబోయే ఒకటి రెండు రోజుల్లో ఆర్ఆర్బీ ట్యాంక్ కింద ఉన్న 10 వేల ఎకరాల ఆయకట్టుకు కూడా నీరు అందుతుందని, అలాగే తిమ్మరాజు ట్యాంక్కు జూలై 19 నుండి 50 క్యూసెక్స్ నీటిని విడుదల చేస్తామని కలెక్టర్ వివరించారు.పంపా పరిధిలోని 8,985 ఎకరాలకు ఆగస్టు మొదటి వారంలో నీరు ఇవ్వడం జరుగుతుందని, తాండవాకు సంబంధించి త్వరలోనే పొరుగు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి నిర్ణయం ప్రకటిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్కు అవసరమైన ఎరువుల కొరత ఎక్కడా లేదని,సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు వార్తలను రైతులు నమ్మవద్దని కలెక్టర్ కోరారు.జిల్లాకు ఈ ఖరీఫ్ మొత్తానికి 57,920 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా,ఇప్పటికే 40,749 మెట్రిక్ టన్నులను సరఫరా చేశామన్నారు. ముఖ్యంగా జూలై నెల యూరియా అవసరం 16,943 మెట్రిక్ టన్నులు కాగా, అంతకంటే అదనంగా 21,034 మెట్రిక్ టన్నులను ఇప్పటికే రైతులకు పంపిణీ చేశామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్గా ప్రవేశపెట్టిన 'ఫ్రేమ్వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్స్' (ఎఫ్ఎఫ్ఎస్) మొబైల్ యాప్ ద్వారా జిల్లాలో ఎరువుల పంపిణీ విజయవంతంగా జరుగుతోందని,యాప్ వాడకంపై అనుమానాలుంటే ఆర్ఎస్కే సిబ్బంది లేదా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ను సంప్రదించాలని సూచించారు. కౌలు రైతులకు కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియాఅందజేస్తున్నామని, రైతులు ఎరువులను ఎంఆర్పీ ధరల కంటే ఎక్కువకు కొనుగోలు చేయవద్దని,ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అలాగే రైతులు డీఏపీకి ప్రత్యామ్నాయంగా టీఎస్పీ (ట్రై సూపర్ ఫాస్ఫేట్) వాడాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ(సర్)గడువును పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జూలై 14తో ముగియాల్సిన 'బీఎల్ఓల ఇంటింటి సర్వే' గడువును జూలై 24, 2026 వరకు పొడిగించడం జరిగిందన్నారు. శాశ్వతంగా వలస వెళ్లిన వారు, మరణించిన వారు, డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు బీఎల్ఓలు గుర్తించినప్పటికీ...తాము ఇంకా అదే ప్రాంతంలో నివసిస్తున్నామని భావించే అర్హులు ఎవరైనా ఉంటే, తగిన ఆధారాలతో కూడిన ఎన్యుమరేషన్ ఫామ్ను బీఎల్ఓలకు అందజేసి తమ పేరును నమోదు చేసుకోవచ్చని జిల్లా తెలిపారు.జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని,డ్రాఫ్ట్ పబ్లికేషన్ తర్వాత ప్రతి ఒక్కరు తమ పోలింగ్ కేంద్రంలో వారి పేరు సరిచూసుకోవాలని, పేరు లేని పక్షంలో ఏఈఆర్ఓ లేదా ఈఆర్ఓలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం అక్టోబర్ 3, 2026 న ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని, అందులో పేరున్న వారికే ఓటు హక్కు ఉంటుందని స్పష్టం చేశారు.రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటే మండలాధికారులతో ఏర్పాటు చేసిన రెవెన్యూ, ఇరిగేషన్,వ్యవసాయ శాఖల సమన్వయ కమిటీలను సంప్రదించాలని కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ ఈ సందర్భంగా కోరారు.

# అంగన్వాడీల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లాకలెక్టర్ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**




కాకినాడ, జూలై 14: (జిఎస్ బి వార్త) : అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు,బాలింతలు చిన్నారులకు నాణ్యమైన సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కు చెందిన సిడిపిఓ లతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు పై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, అంగన్వాడి కేంద్రాల, అంగన్వాడి కేంద్రాల్లో తాగునీరు మరుగుదొడ్లు నిర్వహణ,పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్, చిన్నారులకు ఆటపాటలతో వివిధ కృత్యాలు నేర్పించడం, సీడీపీవోల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలు తనిఖీ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ ఐసీడీఎస్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 1986 అంగన్వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన సేవలను అందించాలనే లక్ష్యంతో సిడిపిఓ లు ప్రత్యేక శ్రద్ధ తో పనిచేయాలన్నారు. 0-5 పిల్లలకు పోషకాహారం ను అందించడం ద్వారా వారిలో బరువు,ఎత్తు పెరుగుదల (గ్రోత్) కు సంబంధించి ప్రతి నెలా బరువు,ఎత్తు ను చెక్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందుతున్న సేవలను మరింత పటిష్టం చేయాలని,ముఖ్యంగా పౌష్టికాహార పంపిణీలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, అంగన్వాడి కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్ల వంటి కనీస సౌకర్యాల నిర్వహణలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. చిన్నారులకు అందిస్తున్న పాలు, గుడ్లు, బాలామృతం ఇతర పౌష్టిక ఆహారం చిన్నారులందరికీ సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాభ్యాసం, వారిలో సృజనాత్మకతను పెంపొందించే కృత్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రతి మాసంలో మూడవ వారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి అంగన్వాడీ కేంద్రానికి వచ్చి పిల్లలకు అందిస్తున్న సేవలపై వారికి వివరించాలని, దీనితోపాటు చిన్నారుల పెరుగుదలకు వారి తల్లిదండ్రులు తీసుకోవలసిన అంశాలపై కూడా వివరించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులు అందిస్తున్న సేవలపై లబ్ధిదారులలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సీడీపీఓ లు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఐసీడీఎస్ పీడీ సీహెచ్.లక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్టుల సీడీపి ఓ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రత్నగిరి వనదుర్గమ్మ ఆలయంలో ఘనంగా "ప్రత్యంగిరా హోమం"




అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై - 14: కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరిపై అమావాస్య పురస్కరించుకుని, మంగళవారం రత్నగిరి క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మ ఆలయంలో ప్రత్యంగిరా హోమం ఘనంగా నిర్వహించారు.దుష్ట శక్తులు,శత్రువుల భాధల నుండి రక్షించి,సకల కార్యముల యందు విజయం చేకూర్చుడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హోమాన్ని లోక శ్రేయస్సు కొరకు,సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వర పూజ చేసి ప్రత్యంగిరా దేవతలను వేద మంత్రోచ్చరణ చేస్తూ హోమాన్ని ప్రారంభించారు.మండపారాధన, కళశస్థాపన, జపములు, తర్పణములు అనంతరం వేద మంత్రోఛ్చారణ,మంగళ వాయిద్యాల నడుమ పవిత్ర హోమ ద్రవ్యాలను షోడశోపచార పూజలు నిర్వహించి, హోమగుండంలో సమర్పించి ప్రత్యంగిర హోమానికి పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను అర్చకులు మరియు వేద పండితులు,వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా రాజమండ్రి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణం..

**పనులను పరిశీలించిన బొడ్డు వెంకటరమణ చౌదరి...**

కోరుకొండ జూలై 14 (జి ఎస్ బి వార్త) : రాజమండ్రి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణ పనులను ఈరోజు రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులకు సూచించారు. పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులకు అన్ని విధాలా ఉపయోగపడేలా ఆధునిక సౌకర్యాలతో కార్యాలయాన్ని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యాలయం ఒక సమన్వయ వేదికగా నిలిచి, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం -- ఈఆర్వో కేటీ సుధాకర్‌ను కమిషనర్ ఘన సన్మానం



కాకినాడ సిటీ జూలై 14 జి ఎస్ బి వార్త : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాకినాడ సిటీ నియోజకవర్గంలో విజయవంతంగా నిర్వహించిన ఈఆర్వో (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ను కార్పొరేషన్ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ అభినందించారు. మంగళవారం సాయంత్రం స్మార్ట్ సిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, కేటీ సుధాకర్‌కు శాలువా కప్పి, జ్ఞాపిక అందించి ఘనంగా సత్కరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆయన చూపిన నాయకత్వం, సమన్వయాన్ని కమిషనర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, డీసీపీ కృష్ణారావుతో పాటు కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# కాపు జాతి లో ముద్రగడ చిరస్మరణీయుడు..

### మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా..



కోరుకొండ జూలై 14 (జి.ఎస్.బి వార్త ): కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ (గ్రూజ) సభ్యు డు ముద్రగడ పద్మనాభం మృతి పట్ల వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కం పూడి రాజా తీవ్ర దిగ్భ్రాం తి వ్యక్తం చేశారు. కాపుల రిజర్వేషన్ కోసం ముద్రగడ పద్మనాభం అలుపెరగని పోరాటం సాగించారన్నారు.కాపుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమనేత అని కొనియాడారు.ఆయన మరణం రాష్ట్రానికి, వైఎస్ ఆర్ సీపీకి,ముఖ్యంగా కాపు సమాజానికి తీరని లోటని అన్నారు.ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ముద్రగడ పద్మనాభం సేవలు, పోరాట స్ఫూర్తి ఎప్పటికీ చిరస్మరణీ యమని రాజా పేర్కొ న్నారు.

# కులాహంకారంతో వైసిపి విష రాజకీయాలు

### సీఎం చంద్రబాబును విమర్శించే స్థాయి జగ్గిరెడ్డికి లేదు
### బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి
### ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పినా.. తీరుమారని వైసీపీ
### చిర్ల జగ్గిరెడ్డి పై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్



రామచంద్రపురం:(జిఎస్ బి వార్త) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రిని విమర్శించే క్రమంలో "బుడ బుక్కలోడు" అనే పదాన్ని పదే పదే ఉపయోగిస్తూ సంచార జాతులకు చెందిన బీసీ వర్గాలను అవమానించడం అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు. బీసీలను కించపరిచేలా మాట్లాడటం వైసీపీ నాయకుల అసలు మనస్తత్వానికి నిదర్శనమని, కుల అహంకారంతో వెనుకబడిన వర్గాలను అవహేళన చేసే రాజకీయాలను ప్రజలు ఎన్నడూ క్షమించరని హెచ్చరించారు. "బీసీలు అంటే అంత చులకనా..? వెనుకబడిన వర్గాలపై ఇంత వివక్ష ఎందుకు..?" అంటూ జగ్గిరెడ్డిని ప్రశ్నించారు. కోనసీమ జిల్లాలో కుల విద్వేషాలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై చట్టప్రకారమే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలను, అన్ని మతాలను సమాన దృష్టితో చూడాల్సిన బాధ్యత రాజకీయ నాయకులపై ఉంటుందని, కానీ వైసీపీకి అలాంటి సంస్కారం లేదని విమర్శించారు. అందుకే ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా తీర్పు ఇచ్చారని అన్నారు. గతంలో బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ, ఇప్పుడు అదే బీసీ సమాజాన్ని అవమానించడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. కేసులు ఎదుర్కోవడం, బూతులు మాట్లాడటం, సమాజంలో చిచ్చు పెట్టడం వైసీపీ నాయకులకు కొత్త కాదని, ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

### బీసీలను అవమానిస్తే సహించం -- గుత్తుల సాయి

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి మాట్లాడుతూ, బీసీలను "బుడ బుక్కలోడు" అంటూ పదేపదే అవమానించడం క్షమించరాని తప్పని అన్నారు. బీసీ వర్గాలను హీనంగా చూపించే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, జగ్గిరెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుంటే, వైసీపీ మాత్రం వాస్తవాలను వక్రీకరిస్తూ విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. ముమ్మిడివరం చెయ్యేరు చెరువు అభివృద్ధికి ప్రభుత్వం రూ.17.74 కోట్లు మంజూరు చేసినప్పటికీ, నిధులు ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేయడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.

### క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం -- పెంద్ర రమేష్

వెనుకబడిన తరగతుల రాష్ట్ర కన్వీనర్ పెంద్ర రమేష్ మాట్లాడుతూ, బీసీలను అవమానించిన జగ్గిరెడ్డి వెంటనే బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. సంచార జాతుల్లోని కళాకారులను అవమానించడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే బీసీలకు సముచిత గౌరవం, అవకాశాలు లభించాయని అన్నారు. బీసీ నాయకులుగా చెప్పుకునే మాజీ ఎంపీ సుభాష్ చంద్రబోస్, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ లు ఈ అంశంపై పక్కన ఉండి మౌనం పాటించడం కూడా బీసీ సమాజాన్ని అవమానించినట్లేనని, వారిద్దరూ కూడా బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గంధం పళ్ళం రాజు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# కోయిర్ ఉత్పత్తుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి

### -- జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్.




అమలాపురం జులై 14,(జిఎస్ బి వార్త): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 16,17 తేదీలలో నిర్వహించనున్న కోనసీమ క్వాయర్ కాంక్లేవ్ - 2026 కార్యక్రమానికి అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టర్ చాంబర్ నందు జిల్లా లైజనింగ్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16, 17 తేదీలలో అనాతవరం వేదిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న కోనసీమ క్వాయర్ కాంక్లేవ్ 2026 మీటింగ్ సంబంధించిన ఏర్పాట్లు, వర్క్ షాప్ నిర్వహణకు సంబంధించిన సన్నద్ధత ముందస్తు చర్యలపై సమావేశ మందిరంలో ఆయన జిల్లా అధికారులు బ్యాంకర్లు ఏపీఐఐసీ వాయర్ బోర్డ్ ప్రతినిధులు మరియు ఉద్యానవన మార్కెటింగ్ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష లో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కేరళ నుండి క్వాయర్ పరిశ్రమలకు సంబంధించిన శాస్త్రవేత్తలను స్థానికంగా వర్క్ షాప్ కు పిలిపించి స్థానికంగా ఉన్న అవకాశాలపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరి పూర్ణమైన అవగాహన కల్పిస్తామన్నారు. అదే విధంగా ప్రభుత్వ రాయితీ పథకాలు బ్యాంకర్ల రుణాల కల్పనతో సమన్వయపరిచి అన్ని విధాల ప్రోత్సహించి స్థానికంగా డ్వాక్రా సంఘం మహిళ లకు ఎం ఎస్ ఎంఈ పథకాల ద్వారా మెరు గైన జీవనోపాదులు కల్పనకు కృషి చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని లక్ష్యత వర్గాల వారు సద్విని యోగపరుచుకో వాలని ఆయన కోరారు. జిల్లాలో కొబ్బరి పంట విస్తారంగా పండుతుందని, అయితే కేవలం ముడి సరుకుగా కాకుండా, దాని నుండి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమలను స్థాపించడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరు గుతాయని పేర్కొన్నారు. ఉద్యానవన, మార్కెటింగ్, పరిశ్రమల శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ వర్క్ షాప్ విజయవంతానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. నూత నంగా పరిశ్రమలు స్థాపించాల నుకునే ఔత్సా హికులకు ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, ముద్రా, పీఎంఈజీపీ వంటి రుణాల మంజూరులో బ్యాంకర్లు ఉదారంగా వ్యవ హరించాలన్నారు వర్క్‌షా ప్‌లోనే బ్యాంక్ స్టాళ్లను 2, ఉద్యాన శాఖ ఒకటి, క్వాయర్ బోర్డు 2 ,క్వాయర్ హస్తకళలకు సంబంధించి 2 , ఎం ఎస్ ఎం ఇ , తరపున ఒకటి విలువ ఆధారిత వస్తువుల తయారీ సంబంధించి 2 ,స్టాళ్లను వెరసి ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన స్థల కేటాయింపులు, మౌలిక వసతుల కల్పనపై ఏపీ ఐఐసీ అధికారులు తగిన కార్యాచ రణతో సిద్ధం కావాలన్నారు క్వాయర్ బోర్డు నిపుణుల ద్వారా అత్యాధునిక సాంకేతి కత పై, మార్కెటింగ్ శాఖ ద్వారా అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలపై ఔత్సాహికులకు ఈ వర్క్ షాప్‌లో పూర్తిస్థాయి అవగాహన కల్పించనున్నార న్నారు? మార్కెటింగ్ అధికారులు గత 5 సంవత్సరాలుగా జిల్లా నుంచి మార్కెటింగ్ అవుతున్న కొబ్బరి ఉత్పత్తుల సమా చారా న్ని సేకరించాలని ఆదేశించారు. ఈ సమా వేశంలో జిల్లా పరిశ్ర మల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ రాదామణి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ, కాయర్ బోర్డ్ సహాయ అధికారి పవన్ కిరణ్, క్వాయర్ బోర్డు ప్రాంతీ య అధికారులు, జిల్లాఉద్యాన శాఖ అధికారి బి వి రమణ మార్కెటింగ్ శాఖ కే విశాలాక్షి, డి ఆర్ డి ఎ: పి డి: డి రాం బాబు, తదితరులు పాల్గొ న్నారు.

# 5 కోట్ల రూపాయలతో పురావస్తు శాఖ మ్యూజియం భవన నిర్మాణం

### శాసనసభ్యులు వనమాడి కొండబాబు



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : సుమారు 5 కోట్ల రూపాయలతో పురావస్తు శాఖ మ్యూజియం కార్యాలయం భవనాన్ని అత్యధిక వసతులతో నిర్మాణం చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మంగళవారం శాసనసభ్యులు వనమాడి పురావస్తు శాఖ కార్యాలయ భవనాన్ని విజిట్ చేసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో ఉన్న పురావస్తు శాఖ మ్యూజియం భవనం శిథిలా వ్యవస్థకు చేరుకోవడం జరిగిందని, పురావస్తు శాఖ మ్యూజియం కార్యాలయ నూతన భవన నిర్మాణం కొరకు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, నేడు పురావస్తు శాఖ మ్యూజియం భవన నిర్మాణానికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, పురావస్త శాఖకు చెందిన విలువైన పత్రాలు మరియు విగ్రహాలు ఇతర వస్తువులను భద్రపరిచేందుకు అత్యాధునికంగా నూతన భవనాన్ని నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సంతాపం



అనపర్తి జూలై 14( జి.ఎస్.బి వార్త ) కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం మరణం పట్ల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైయస్ఆర్‌సీపి సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అయన మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం సామాజిక న్యాయం, కాపు వర్గ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమనేత అని కొనియాడారు. ఆయన మరణం రాష్ట్రానికి, ముఖ్యంగా కాపు సమాజానికి తీరని లోటని అన్నారు. పద్మనాభం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ముద్రగడ సేవలు, పోరాట స్ఫూర్తి ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయి అని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## పత్రికా ప్రకటన


### కీ॥శే॥ చింతా కృష్ణకుమారి (లేటు)



డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ ముమ్మిడివరం మండలం కర్రివాని రేవు గ్రామ పంచాయతీ, చింతావానిరేవు కొత్తలంక పోస్ట్, డోర్. నె. 2-171, కాపురస్తులు, W/o. చింతా దుర్గారావు వరద రాజులు (లేటు) ఇచ్చిన పత్రిక మా తల్లి చింతాకృష్ణ కుమారి W/o. వరద రాజులు (లేటు) చింతావాని రేవు గ్రామంలో ఇంటి వద్ద 20-9-2008వ సంవత్సరంలో సహజంగా మరణించారు. వీరి మరణం కర్రివాని రేవు గ్రామ పంచాయతీ నందు నమోదు కాలేదు. దీనికి అభ్యంతరాలు ఏమైన ఉన్న యెడల రెవెన్యూ డివిజన్ అధికారి, అమలాపురం లేదా తహసీల్దార్ ముమ్మిడి వరం వారికి తెలియజేయగలరు.

చింతా దుర్గా రమణ W/o. వరద రాజులు (లేటు)
చింతావని రేవు, కర్రివాని రేవు గ్రామంచాయతీ డోర్. నెం. 2-171, కొత్తలంక పోస్ట్
ముమ్మిడివరం మండలం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 9666760033

# కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతి పట్ల ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తీవ్ర దిగ్భ్రాంతి....




మండపేట (జిఎస్ బి వార్త) : కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం అకాల మరణవార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం మరణం రాష్ట్ర రాజకీయాలకు మాత్రమే కాకుండా, ముఖ్యంగా కాపు సామాజిక వర్గానికి తీరని లోటును కలిగించిందని ఆయన సంతాపం వ్యక్తం చేశారు. కాపు సమాజం హక్కులు, సంక్షేమం, అభ్యున్నతి కోసం జీవితాంతం అహర్నిశలు అజేయ పోరాటం చేసిన మహానాయకుడిగా ముద్రగడ పద్మనాభం చరిత్రలో చిరస్మరణీయులవుతారని తోట త్రిమూర్తులు కొనియాడారు. కాపు సమాజానికి మార్గదర్శకులు, సమస్యల సమయంలో ఆశాకిరణంగా నిలిచిన నాయకుడి మరణం ఎంతో బాధాకరం. ఆయన సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేమని తోట త్రిమూర్తులు స్మరించుకున్నారు. ముద్రగడ పద్మనాభం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తోట త్రిమూర్తులు తెలిపారు.

# జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం ను పరామర్శించిన ఎమ్మెల్యే నానాజీ



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ముంబైలో శస్త్రచికిత్స అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు.

# ఘనంగా జేఎన్టీయూకే కళాశాల వార్షికోత్సవం.



కాకినాడ : (జిఎస్ బి వార్త): జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ (జేఎన్టీయూకే) పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, కాకినాడ (యూసీఈకే) 80వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న "ఇంటర్నేషనల్ సింపోజియం ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ టెక్నికల్ ఎడ్యుకేషన్" ప్రారంభోత్సవ కార్యక్రమం జూలై 14 మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) మాజీ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు డా.జి.సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జేఎన్టీయూకే గౌరవనీయ వైస్ ఛాన్సలర్ ప్రొ.సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొ. కె. పద్మరాజు, అకాడెమిక్స్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.జి.వి.ఎస్.ఆర్.దీక్షితులు, అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. ఎం. స్వరూపారాణి వేదికను అలంకరించారు. ప్రారంభంలో యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొ. కె. పద్మరాజు స్వాగతోపన్యాసం చేస్తూ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎనిమిది దశాబ్దాలుగా నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తూ దేశానికి వేలాది మంది ప్రతిభావంతులైన ఇంజినీర్లను అందించిందని పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సు ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తల అనుభవాలను తెలుసుకునే అరుదైన అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొ.సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ, 80 సంవత్సరాలుగా యూసీఈకే సాధించిన ప్రగతి ప్రతి పూర్వ విద్యార్థికి, అధ్యాపకునికి గర్వకారణమని అన్నారు. ఒక సాధారణ ఇంజినీరింగ్ కళాశాలగా ప్రారంభమైన ఈ విద్యాసంస్థ నేడు ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యా, పరిశోధనా కేంద్రంగా ఎదిగిందని పేర్కొన్నారు. భవిష్యత్ సాంకేతిక అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేధస్సు (ఆ×) ఆధారిత వ్యక్తిగత అభ్యాస విధానాలు, గ్రీన్ మరియు సుస్థిర సాంకేతికతలు, ఈ-మొబిలిటీ, నూతన విద్యా విధానం (చీఇూ-2020) వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు ఫ్లెక్సిబుల్ కరిక్యులం, మల్టిపుల్ ఎంట్రీ-ఎగ్జిట్ విధానం, పరిశ్రమలతో అనుసంధానమైన కోర్సులు, వాస్తవ పారిశ్రామిక సమస్యలపై ఆధారిత అభ్యాస విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తరగతి గది బోధనను పరిశ్రమలతో ప్రత్యక్షంగా అనుసంధానం చేయడం ద్వారా మాత్రమే ప్రపంచ స్థాయి ఇంజినీర్లను తీర్చిదిద్దగలమని ఆయన అభిప్రాయపడ్డారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.